
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
మంగళవారం 18 మార్చి 2025



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.120	180	200
సూర్యాపేట	రూ.95	140	170
నల్లగొండ	రూ.100	145	180

ఉష్ణోగ్రత గరిష్ఠం 37.5 । కనిష్ఠం 20.0



అందాల అనుపు

కృష్ణమ్మ వెంట పచ్చదనం పరుచుకున్న ఎత్తయిన కొండలు.. గౌతమ బుద్ధుడి కాలం నాటి చరిత్రను చాటే నిర్మాణాలు.. ఆచార్య నాగార్జునుడు నడియాడిన నేల.. ఇవన్నీ నాగార్జున సాగర్‌లోని అనుపు సొంతం.

•7లో..

చూసొద్దాం



రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:32 (మంగళవారం సాయంత్రం) సహర్: 5:00 (బుధవారం ఉదయం)

విజయవిహార్‌కు
కొత్త సొబగులు

- రూ.5కోట్లతో ఆధునికీకరణ
- ఇప్పటికే ప్రారంభమైన పనులు
- మేలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు
- ఒక రోజు బుద్ధవనం, నాగార్జునకొండ సందర్శన
- విజయవిహార్ అతిథిగృహంలో బసకు ఏర్పాట్లు



సాగర్ హిల్‌కాలనీలోని విజయవిహార్ అతిథి గృహం

నాగార్జునసాగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రం, అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయవిహార్ వీఐపీ అతిథి గృహం కొత్త సొబగులు సంతరించుకోనుంది. మే నెలలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తుండగా, 140 దేశాలకు చెందిన యువతులు, మూడు వేల మంది దేశ విదేశీ మీడియా ప్రతినిధులు రానున్నారు. పోటీల మధ్య ఒకరోజు నాగార్జునసాగర్‌ను సందర్శించనున్నారు. దీంతో విజయవిహార్ ఆధునీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5కోట్లు మంజూరు చేసింది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇక్కడికి వచ్చే వీఐపీలు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల కోసం 1963లో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో విజయవిహార్ అతిథి గృహం నిర్మించారు. రెండు దశాబ్దాల తర్వాత విజయవిహార్‌ను పర్యాటక శాఖకు అప్పగించారు. ప్రస్తుతం 'హరిత విజయవిహార్' పేరుతో నిర్వహిస్తున్నారు. 32 సంవత్సరాలుగా దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు, రాష్ట్రపతులు, గవర్నర్‌లు, సీఎంలు, మంత్రులు ఇక్కడే బస చేస్తారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 7వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే యువతులు, దేశ విదేశీ మీడియా ప్రతినిధులు పోటీల మధ్య ఒకరోజు నాగార్జునసాగర్, బుద్ధవనం, జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండను సందర్శించనున్నారు. దీంతో వారు బస చేసేందుకు వీఐపీ అతిథి గృహం విజయవిహార్‌ను ఎంపిక చేశారు.

ప్రారంభమైన పనులు



విజయవిహార్ అతిథి గృహానికి కొత్త సొబగులు అద్దుతున్నారు. విజయవిహార్‌లో మొత్తం 38 గదులు ఉండగా అందులో సమాగమం విభాగంలో 20 స్టాండర్డ్ రూమ్స్ , రిసెప్షన్ పైన 10 సూట్ రూమ్స్, సరోవర్ విభాగంలో 8 డీలక్స్ గదులున్నాయి. ఈ గదుల్లో ఉన్న పాత టైల్స్ తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయనున్నారు. బాత్ రూంలు, సీలింగ్, ఎలక్ట్రికల్, మంచాలు, తలుపులు, దర్వాజాలు, స్లాబ్ పైభాగంలో చిప్పింగ్ ఏర్పాటు చేయనున్నారు. టెంట్ కాటేజీలు, స్విమ్మింగ్ పూల్ మరమ్మతులు కూడా చేయనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ, ప్రభుత్వం నుంచి రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పనులు ప్రారంభమైనట్లు పర్యాటక శాఖ డీఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 45 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

ఎందుకు దాచిపెట్టారు?

ఇంటర్ బోర్డు అధికారుల విచారణ

హాలియా, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షల ప్రశ్న పత్రాల ప్యాకింగ్‌లో నిర్లక్ష్యంపై ఇంటర్ బోర్డు నుంచి వచ్చిన ఇద్దరు అధికారులు హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో సోమవారం విచారణ నిర్వహించారు. డీఐఈవో దస్రునాయక్‌తోపాటు, 12వ తేదీన పరీక్షా కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌గా విధుల్లో ఉన్న మల్లారెడ్డి, బాలాజీలను చీఫ్ సూపరింటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ జాకీర్‌హుస్సేన్, డిపార్ట్‌మెంటల్ అధికారి కట్ల వెంకటేష్‌ను విచారించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ కేంద్రానికి ముందుగా రావడానికి కారణం ఏంటీ? జరిగిన పొరపాటుపై సమాచారం ఎందుకు ఇవ్వలేదు? సంఘటనను ఎందుకు దాచిపెట్టారు? అని ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. విచారణకు సంబంధించిన పలు విషయాలను బోర్డుకు నివేదించనున్నట్లు అధికారులు తెలిపారు. మరో వైపు ఈ ఘటనపై విచారించాల్సిందిగా సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించగా, ఆయన ఆదేశాల మేరకు అనుముల మండల తహసీల్దార్ రఘు విచారణ నిర్వహించారు. అయితే పోలీస్‌స్టేషన్‌లో పెట్టెల్లో భద్రపరిచిన ఇంటర్ మీడియట్ ప్రశ్న పత్రాలు డే-1 నుంచి డే-12 వరకు బండిల్స్‌గా ఉంటాయి. పరీక్షల నిర్వహణ తేదీల వారిగా వాటిని పెట్టెల్లో అమర్చుకుంటే పొరపాటు జరిగే అవకాశం ఉండదని, ప్రశ్నపత్రాలను తెచ్చేటప్పుడు ఒకటికి రెండు సార్లు సరిచూసుకుంటే సరిపోయేదని పలువురు సీనియర్ అధ్యాపకులు పేర్కొంటున్నారు. 12వ తేదీన నిర్వహించిన ఆరో రోజు పరీక్షకు సంబంధించిన జనరల్, ఒకేషనల్ ప్రశ్న పత్రాలతో పాటు 7వ రోజు ప్రశ్న పత్రాలను కూడా తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని పేర్కొంటున్నారు.

యాదాద్రి థర్మల్‌పవర్ ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు, భూములు కోల్పోయినవారి కుటుంబీకులకు ఉద్యోగాలిచ్చే ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. తాజాగా, జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే నిర్వాసితులకు తొలిదశ నియామక ఉత్తర్వులు ఇచ్చే ప్రక్రియ చేపడతామని ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఇటీవల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వాసితులు ఉపముఖ్యమంత్రిని కలిసి ఉద్యోగాల గురించి విన్నవించగా, ఈ మేరకు వారికి హామీ దక్కింది.

– (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను కలిసిన నిర్వాసితులు



వైటీపీఎస్ నిర్వాసితులకు
ఏప్రిల్‌లో ఉద్యోగాలు

యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంతో నిర్వాసితులు, భూములు కోల్పోయినవారికి ఇంటికో ఉద్యోగమిస్తామని శంకుస్థాపన సమయంలో అప్పటి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొలిసారి పవర్‌ప్లాంటును సందర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించి ఉద్యోగాలిస్తామని, అది తమ కనీస బాధ్యత అని పేర్కొనడమే గాక, ఆ ప్రక్రియను వేగవంతంగా చేపట్టేందుకు జెన్‌కో, రెవెన్యూ యంత్రాంగాన్ని సమాయత్తం చేశారు. దీంతో గత ఏడాది అక్టోబరు నుంచి నిర్వాసితుల్లో ఉద్యోగాలకు అర్హులైన వారి వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించి కలెక్టర్ ద్వారా జెన్‌కో డైరెక్టర్‌కు నివేదించారు.

నైపుణ్య శిక్షణ ఇచ్చాకే కొలువులోకి

అర్హులైనవారికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చిన తర్వాత వారి అర్హతల మేరకు తొలుత నైపుణ్య శిక్షణ అందించాలని జెన్‌కో అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ఈ మేరకు వీరందరికీ తొలుత ఇప్పటికే పనిచేస్తున్న విద్యుదుత్పత్తి కేంద్రాల్లో శిక్షణ ఇప్పిస్తారని జెన్‌కో వర్గాలు చెబుతున్నాయి. అదేవిధంగా వీరిని కొంతకాలం పాటు ప్రొబేషనరీలో ఉంచుతారని, ఆ సమయంలో పూర్తిస్థాయిలో పనితీరు మెరుగుపడ్డాక రెగ్యులర్ చేస్తారని చెబుతున్నారు.

తొలిదశలో 112 మందికి కొలువులు

ఉపముఖ్యమంత్రి హామీ మేరకు తొలిదశలో ఏప్రిల్‌లో నిర్వాసితుల కుటుంబాల్లోని అర్హులకు ఉద్యోగ నియామకపత్రాలు ఇవ్వనున్నారు. గత ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో రెవెన్యూ అధికారులు మోదుగులకుంటతండా, కపూర్‌తండాలకు చెందిన జాబ్‌కార్డులు పొందిన 133 కుటుంబాల్లో ఉద్యోగానికి ప్రతిపాదిస్తున్న వారి విద్యార్హతల పత్రాలు, నివాస పత్రాలు, కులధ్రువీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికెట్లను పరిశీలించి నమోదు చేసుకున్నారు. వీటిలో 112 మందికి సంబంధించిన పత్రాలన్నీ సరిగా ఉన్నాయని వివరాలను జెన్‌కోకు సైతం అందజేశారు. తాజాగా, డిప్యూటీ సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ 112 మందికి ఏప్రిల్‌లో నియామక ఉత్తర్వులు అందనున్నాయి. మిగిలిన 21 కుటుంబాలకు చెందినవారికి సైతం ఉద్యోగాలు వస్తాయని, వారిచ్చిన ధ్రువీకరణ పత్రాలు, వారసత్వ ఖరారు పత్రాలను మరోసారి పరిశీలించిన తదుపరి ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపడతారని జెన్‌కో అధికారులు పేర్కొన్నారు.

- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క హామీ
- జెన్‌కోకు చేరిన అర్హుల వివరాల జాబితా
- ఎమ్మెల్యే బీఎల్ఆర్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎంను కలిసిన నిర్వాసితులు
- తొలివిడతలో 112 మందికి గ్రీన్‌సిగ్నల్
- మలివిడతలో అందరికీ ఇప్పిస్తామని హామీ
- చివరి విడత నిర్వాసితులు, అటవీభూములు కోల్పోయినవారిపై తేలని నిర్ణయం

రెండో విడతతో అందరికీ ఉద్యోగాలొస్తాయనే హామీ...

పవర్‌ప్లాంట్‌లో ఇళ్లను సైతం కోల్పోయిన మోదుగులకుంట తండా, కపూర్‌తండా వాసులతో పాటు, భూములను కోల్పోయిన వీర్లపాలెం, తాళ్లవీరప్పగూడెం(కొత్తపల్లి), తిమ్మాపురం గ్రామాలకు చెందిన మొత్తం 573 మందికి తొలుత ఉద్యోగ హామీ పత్రాలు అందజేశారు. వీరిలో రెండుతండాలకు సంబంధించిన 133 కుటుంబాలు మినహా, భూములు కోల్పోయిన 440 కుటుంబాలకు సైతం వారి కుటుంబాల నుంచి ఉద్యోగాల కోసం ఎవరికి ప్రతిపాదిస్తారో వారి విద్యార్హతలు, వారసత్వ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు వారిలో దాదాపు 344 మంది ఇప్పటికే ధ్రువీకరణ పత్రాలను అందజేయగా...

- మిగతా 8వ పేజీలో...

మఖానా పంటను జిల్లాలో విస్తరింపజేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): బీహార్ రాష్ట్రం మాదిరిగా జిల్లాలో 'మఖానా' పంటను విస్తరింపజేయాలని, ఈ పంట సాగుతో రైతులకు అధిక లాభం ఉందని, అందుకు వారిని ప్రోత్సహించాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం అనంతరం అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. మఖానాలో కాల్షియం ఎక్కువగా ఉంటుందని, దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయని, ప్రపంచ మార్కెట్లో సైతం దీనికి విపరీతమైన ధర ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పైలట్ పద్ధతిన జిల్లాలో సాగుచేసేలా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో మాట్లాడామన్నారు. ముందుగా నల్లగొండ, కట్టంగూరు, తిప్పర్తి, కొండమల్లేపల్లి, చందంపేట తదితర మండలాల్లో మఖానా ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే జిల్లా నుంచి శాస్త్రవేత్తలను, వ్యవసాయ అధికారులను బీహార్ రాష్ట్రానికి అధ్యయనం నిమిత్తం పంపించామన్నారు. అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ ఈ పంట సాగు పద్ధతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎంపిక చేసిన మండలాల్లో రైతులకు ఈ పంటపై అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయాధికారులు నోడల్ అధికారిగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ సీజన్‌కు ముందే ఆయా డివిజన్ల వారిగా రైతు సదస్సులు నిర్వహించాలన్నారు. జిలా రైతులు ఎక్కువ శాతం వరినే సాగుచేస్తున్నారని, వేసవిలో సాగునీరు సరిపోని సమయంలో, భూగర్భ జలాలు తగ్గినప్పుడు ఇబ్బంది ఏర్పడుతోందని, అదే ఆరుతడి, ఉద్యాన పంటలు సాగుచేస్తే తక్కువ నీటి వినియోగంతోపాటు లాభాలు కూడా పొందవచ్చన్నారు. వచ్చే వ్యవసాయ సీజన్‌లో రైతులు ఎంత మేర వరి సాగుచేస్తారో వివరాలు సేకరించాలన్నారు. మునిసిపాలిటీలు, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ నీటిని తాగేందుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించవద్దని అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఇతర అవసరాలకు వినియోగిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించాలన్నారు. జిల్లా అధికారులంతా తప్పనిసరిగా 'ప్రజావాణి'కి హాజరుకావాలన్నారు. గత ఏడాది లాగే వచ్చే విద్యాసంవత్సరంలో జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం అనంతరం యూనిఫామ్స్ ఇచ్చేందుకు విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 1,180 పాఠశాలల్లో 70,253 మంది విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టేందుకు 1,180 స్వయం సహాయక బృందాలను గుర్తించామన్నారు. ఒక్కో సంఘానికి 70 చొప్పున డ్రెస్సులు ఇస్తున్నామని, మెటీరియల్ వచ్చిన వెంటనే మే 31నాటికి వీటిని కుట్టడం పూర్తిచేసి అందజేస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నత స్థానం సాధించేందుకు కృషి చేయాలి

సమాజంలో అత్యున్నత స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లకు చెందిన పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. పదో తరగతి జీవితంలో అన్నింటికీ పునాది అని, ఈ పరీక్షలను సవాల్‌గా తీసుకోవాలన్నారు. సమయాన్ని వృథా చేసుకోకుండా చదవాలన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పదో తరగతిలో 10జీపీఏ సాధించి జిల్లాకు పేరు తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఇన్‌చార్జి డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ప్రతీ గ్రామానికి ఒక పోలీస్ అధికారి నియామకం: ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రతీ గ్రామానికి ఓ పోలీస్ అధికారి(వీపీవో)ను నియమిస్తున్నామన్నారు. వీపీవోలు క్రమం తప్పకుండా జిల్లాలో వారికి కేటాయించిన గ్రామాన్ని సందర్శించాలన్నారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను వారి పైఅధికారులకు తెలియజేస్తూ పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. నేరాల అదుపునకు గ్రామంలో ప్రజలతో మమేకమవ్వాలని, నేరస్థుల కదలికలను, కొత్తగా వచ్చే అనుమానితుల సమాచారం తెలుసుకోవడం ద్వారా నేరాలను నిరోధించవచ్చన్నారు. అమాయక ప్రజలు మధ్యవర్తులు, పెద్దమనుషుల ప్రభావానికి గురికాకుండా సమస్యలపై భయాందోళన లేకుండా నేరుగా ఫిర్యాదుదారుడు అధికారిని కలిసే వాతావరణాన్ని వీపీవోలు కల్పించాలన్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌కి వస్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో పెంచాలన్నారు.

గ్రీవెన్స్‌డేతో సమస్యల పరిష్కారం

బాధితుల సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 35 మంది బాధితుల నుంచి ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఫిర్యాదులు తీసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీస్ అధికారులను ఫోన్‌లో ఆదేశించారు.



గ్రీవెన్స్‌డేలో బాధితుల సమస్యను తెలుసుకుంటున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

21 నుంచి పదో తరగతి
పరీక్షలు

డీఈవో భిక్షపతి

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తామని, అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారని, ఆయన ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ ఏడాది పరీక్షలకు 105 రెగ్యులర్ కేంద్రాలను, మూడు ప్రైవేట్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 18,666 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలను రాయనున్నట్లు తెలిపారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● హేమంత్‌కుమార్, మోత్కూరు వైద్యాధికారి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



వేసవిలో ఎండలు మండిపోతుండడంతో ఎండలో పనిచేసే వారికి, వేడి ఎక్కువగా ఉండే ఇళ్లలో నివసించే వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్ తెలిపారు. కొన్ని సందర్భాల్లో కూడా ప్రాణాంతకమేనని పేర్కొన్నారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తికి వెంటనే అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సపై 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి: వేసవిలో ఎండల మూలంగా వచ్చే వ్యాధులేమిటి?

డాక్టర్: వేసవిలో ఎండల కారణంగా ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: వడ దెబ్బ ఎలా తగులుతుంది. ఏ వయస్సు వారికి తగులుతుంది?

డాక్టర్: ఎండలో పనిచేసే ఉపాధి, వ్యవసాయ కూలీలు, రైతులు, ఎండలో తిరిగేవారికి, నిప్పుల కొలిమిలాంటి వేడి ప్రదేశాల్లో పనిచేసేవారికి, వెంటిలేషన్ సరిగా లేక బాగా వేడిగా ఉండే ఇళ్లలో నివసించే వారికి వడ దెబ్బతగిలే అవకాశముంటుంది. వయస్సుతో నిమిత్తం లేదు.

ఆంధ్రజ్యోతి: వడదెబ్బ లక్షణాలేమిటి?

డాక్టర్: శరీర ఉష్ణోగ్రత ఎక్కువ ఉండడం (జ్వరం రావడం), తలనొప్పి, వికారం, చెమట పట్టడం, వాంతులు, నోరు తడారిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లాంటి లక్షణాలు కన్పిస్తాయి.

ఆంధ్రజ్యోతి: వడ దెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

డాక్టర్: వడ దెబ్బ తగలకుండా ఉపాధి, వ్యవసాయ కూలీలు, రైతులు, ఉదయం 10 గంటల వరకే పనిచేయాలి. సాయంత్రం 4 గంటల తర్వాత పని చేయాలి. ఎండలో పని చేసేప్పుడు కనీసం గంటకోసారి చెట్టు నీడకు వెళ్లి కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి. వీలైనన్ని ఎక్కువ సార్లు, ఎక్కువ నీరు తాగాలి. వదులుగా ఉండే నూలు(కాటన్) దుస్తులు ధరించాలి. ఎండలో తిరిగే వారు, ప్రయాణాలు చేసే వారు తలపై టోపీ పెట్టుకోవాలి. ఏసీలు లేకపోయినా దర్వాజలు, కిటికీలకు గడ్డి పరదాలు కట్టి అప్పుడప్పుడు నీటితో తడుపుతూ గదులు చల్లగా ఉండేలా చూసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: వడదెబ్బ తగిలిన వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స అందించాలి?

డాక్టర్: వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చెట్టు నీడకుగాని, చల్లటి ప్రదేశానికి గాని తరలించాలి. వ్యక్తికి గాలి తగిలేలా చూడాలి. ఐస్ వాటర్ కాకుండా, కుండలోని చల్లని నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ తాగించాలి. వీలైనంత తొందరగా ఆస్పత్రికి తరలించాలి.

ఆంధ్రజ్యోతి: పీహెచ్‌సీల్లో, సబ్‌సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయా?

డాక్టర్: పీహెచ్‌సీలో, ఆరోగ్య ఉపకేంద్రాల్లో, ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాం.

● (ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

విజయవిహార్ పార్కులో మంటలు

● బకెట్లతో నీళ్లు చల్లి మంటలు అదుపులోకి తెచ్చిన సిబ్బంది





మంటలు ఆర్పుతున్న సిబ్బంది, తగలబడుతున్న ఎండు గడ్డి

నాగార్జునసాగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ హిల్ కాలనీలో గల విజయ విహార్ అతిథి గృహం పార్కులో సోమవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఎకరం మేర గడ్డి కాలి బూడిదైంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్రధాన గేటు వెంట ఉన్న పార్కులో ఉన్న ఎండిన గడ్డిపై మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్ తాగి అర్పకుండా వేయడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. విషయం తెలుసుకున్న మేనేజర్ కిరణ్ అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని చెట్ల కొమ్మలు, బకెట్లలో నీళ్లు తీసుకొచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సాగర్‌లో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో ఇక్కడ అడవిలో, పార్కులో మంటలు చెలరేగినపుడు ఆర్పడం కష్టంగా మారింది. కేవలం చెట్ల కొమ్మలు, ఇసుక, బిందెలు, బకెట్లతో నీళ్లు పోసి మంటలు ఆర్పాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది వేసవిలో విజయ విహార్ అతిథి గృహంలోని పార్కులో మంటలు అంటుకుని ఎకరం మేర గడ్డి తగలబడుతున్నా పర్యాటక శాఖ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదు. మంటలు ఆర్పేందుకు సమీపంలో ట్యాంకరుతో నీటిని అందుబాటులోకి ఉంచుకోవడం, మంటలు ఆర్పే సిలెండర్లను తెప్పించడం, ఎండిన గడ్డి తొలగించడం వంటి ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టిపెట్టాలని స్థానికులు, పర్యాటకులు చెబుతున్నారు.



వానరం.. సూర్యనమస్కారం: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సాయంత్రవేళ ఓ వాహనం సూర్య నమస్కారం చేసి ముద్దాడుతున్నట్లు ఉన్న దృశ్యం 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కింది.. సూర్యస్తమయం సమయాన ఈ దృశ్యం కొండపైన భక్తులను కట్టిపడేసింది. ● స్టాఫ్ ఫోటో గ్రాఫర్, యాదాద్రి- ఆంధ్రజ్యోతి

కాంగ్రెస్ నాయకుడు దారుణహత్య

● గొడ్డలితో దాడి చేసిన ప్రత్యర్థులు ● సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండలంలో ఘటన ● మిర్యాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు



మెంచు చక్రయ్యగౌడ్(ఫైల్)

నూతనకల్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమవారం దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెంచు చక్రయ్యగౌడ్(65) సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వస్తుండగా ముత్యాలమ్మ గుడి సమీపంలో కొందరు ప్రత్యర్థులు గొడ్డళ్లతో దాడి చేశారు. తల, చేతులు, కాళ్లకు తీవ్రగాయాలైన చక్రయ్యగౌడ్ రోడ్డు పక్కన గోతిలో పడి ఉన్నాడు. అటుగా వెళ్లిన గొర్రెల కాపరులు గమనించి గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చి సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చక్రయ్యగౌడ్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

రాజకీయ ఆధిపత్య వివాదంతోనే హత్య: డీఎస్పీ

రాజకీయ, కుటుంబ సభ్యుల ఆధిపత్యం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు సూర్యాపేట డీఎస్పీ రవి తెలిపారు. చక్రయ్యగౌడ్ కుమార్తె అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హత్యకు కారణాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. మిర్యాల గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇరువర్గాలు గ్రామంలో ఆధిపత్యం కోసం ఘర్షణ ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఏడాదిగా గ్రామంలో స్వల్ప ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హత్య జరగటం చర్చనీయాంశమైంది.

రాజకీయ ఆధిపత్య పోరు

మిర్యాల గ్రామంలో ఆధిపత్య పోరులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెంచు చక్రయ్యగౌడ్ హత్యకు గురయ్యారు. రెండు దశాబ్దాలుగా గ్రామంలో ఏక చత్రాధిపత్యం వహించిన చక్రయ్య ఆధిపత్య పోరులో తన కుటుంబ సభ్యుల చేతిలోనే దారుణ హత్యకు గురయ్యాడు. 2006లో చక్రయ్య సర్పంచ్ పదవి కాలం ముగిసిన తర్వాత జరిగిన ఎన్నికల్లో తన అనుచరుడిని నిలబెట్టి గెలిపించేవాడు. 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తన సొంత కూతురిని నిలబెట్టి గెలిపించాడు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు అదే గ్రామానికి తన సొంత అల్లుడితో మూడు సంవత్సరాల నుంచి రాజకీయ విభేదాలు రావడంతో చక్రయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. గ్రామంలో జరిగే చిన్న చిన్న పంచాయితీల్లో వారి మధ్య విభేధాలు తీవ్రమయ్యాయి. 2023లో ఆ గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయ భూముల వేలంలో పాల్గొన్న మెంచు చక్రయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులపై ప్రత్యర్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో ఇరు వర్గాలపై కేసులు నమోదయ్యాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల అనంతరం చక్రయ్య అల్లుడు సైతం కాంగ్రెస్‌లో చేరడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. దీంతో ఇరు వర్గాల మధ్య ఆధిపత్యపోరు తీవ్రమైంది. ఈ నేపథ్యంలోనే చక్రయ్యగౌడ్ హత్య జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో జరిగే వార సంత ఆదాయం కూడా ఆధిపత్య పోరు తీవ్రం కావడానికి కారణం కాకపోలేదని పలువురు అంటున్నారు. హత్య వార్త తెలియగానే కొంతమంది గ్రామాన్ని వదిలివెళ్లారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై ఫిర్యాదు

బీబీనగర్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిపైనా, ప్రభుత్వంపైనా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకులు యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. రవి పులుసు ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే పేరుగల వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కొన్ని యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చిత్రీకరించి పోస్టు పెట్టి ఎక్స్ ద్వారా కించపరుస్తున్నారని ఆరోపించారు. సదరు వ్యక్తిపై సోషల్ మీడియా యాక్టు ప్రకారం చర్యలు తీసుకుని వీడియోలు పేజీని పూర్తిగా తొలగించాలని ఎస్ఐ రమేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పలాంచి శ్రీకాంత్, సదానంద్‌గౌడ్, వేణుగౌడ్, అనిల్ ఉన్నారు.

చెత్తకు నిప్పు.. కాలిన పైపులు

మోత్కూరు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని బుజిలాపురం గ్రామ శివారులో కుంట శిఖంభూమిని సాగు చేసుకుంటున్న రైతు ఆకుల రవి సోమవారం పత్తికట్టె కాలబెట్టడానికి నిప్పు పెట్టాడు. ఎండ గాలికి మంటలు లేచి పక్కన ఉన్న ముశిపట్ల గ్రామానికి చెందిన పైళ్ల సత్తిరెడ్డి వ్యవసాయ భూమిలోకి విస్తరించి (వెళ్లి) కూరగాయల తోటకు వేసిన పందిరి రాతి కడీలు, పైపు లైన్, డ్రిప్ పైపులు, కుండీ కాలిపోయాయి. బాధితుడు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చిమంటలు ఆర్పారు. సుమారు రూ.రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు సత్తిరెడ్డి తెలిపారు. ఎవరూ లేని సమయంలో నిప్పు పెట్టి తన పైపులైన్, డ్రిప్ పైపులు, కుండీ కాలిపోవడానికి కారకుడైన రవి చర్య తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సత్తిరెడ్డి చెప్పారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి



గోగుల కవిత (ఫైల్)

ఆత్మకూర్(ఎస్), మార్చి 17(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో మహిళ మృతిచెందింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోగుల కవిత(30) సోమవారం ఉదయం ఆకస్మాత్తుగా అస్వస్థతతో పడిపోవడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతురాలి చిన్న కుమారుడు గోగుల జేమ్స్ తాత సూర వెంకన్నకు ఫోన్ చేసి తల్లి కవిత స్పృహ తప్పిపడిపోయిందని చెప్పడంతో వెంకన్న కుటుంబసభ్యులతో కలిసి సూర్యాపేటకు చేరుకున్నాడు. కుమార్తె కవిత మృతిచెందడంతో వెంకన్న అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమార్తె మృతికి అల్లుడు గోగుల కమలాకర్, అతని తండ్రి కారణమని పేర్కొన్నాడు. కమలాకర్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని కుమార్తె కవితను వేధిస్తున్నాడని ఆరోపించాడు. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టినట్లు తెలిపారు. తన కుమార్తెను అల్లుడు, అతని కుటుంబ సభ్యులు కొట్టి చంపారని ఆరోపించాడు. వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.


వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి



ఆంజనేయులు (ఫైల్)

మేళ్లచెర్వు, మార్చి17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సోమవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతిచెందారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన పెద్దారపు ఆంజనేయులు(29) సోమవారం ఉదయం 11గంటల సమయంలో మేళ్లచెర్వులో కిరాణ సరుకులు కొనుగోలు చేసుకొని బైక్‌పై మేళ్లచెర్వు నుంచి సింగారం వెళ్తుండగా మేళ్లచెర్వు నుంచి కోదాడ వైపు వెళ్తున్న ఓ సిమెంట్ కంపెనీకి చెందిన ట్రాన్స్‌పోర్ట్ లారీని దాటే క్రమంలో అదుపు తప్పి లారీకి ఎడమ పక్కన ముందు చక్రాల కిందిపడి మృతిచెందాడు. ఆంజనేయులుకు 13నెలల క్రితమే వివాహమైంది. భార్య ప్రస్తుతం గర్భవతి. కాగా ఘటనకు కారణమైన లారీ డ్రైవర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. కుటుంబాన్ని పోషించే కుమారుడి మృతితో తల్లిదండ్రులు, భార్య కన్నీరుమున్నీరుగా విలపించారు. ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం స్పందించకపోవడంతో గ్రామస్థులు, కుటుంబసభ్యులు స్థానిక మైహోం సిమెంట్ ఫ్యాక్టరీ ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు.

స్నేహితుడి పెళ్లికి వెళుతూ..



సందీప్ (ఫైల్)

నేరేడుచర్ల: స్నేహితుడి పెళ్లికి బైక్‌పై వెళ్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో ఆగి ఉన్న లారీని ఢీకొని విద్యార్థి మృతిచెందాడు. పాలకవీడు మండలం బెట్టెతండాకు చెందిన బండావత్ సందీప్(20) హైదరాబాద్‌లోని మహవీర్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హోలీ పండుగకు ఇంటికి వచ్చిన సందీప్ స్నేహితుడి పెళ్లి ఉండడంతో ఇంటి వద్దనే ఉన్నాడు. సోమవారం హాలియాలోని స్నేహితుడి పెళ్లి కోసం తన తండ్రి బండావత్ శ్రీనునాయక్ ద్విచక్రవాహనం తీసుకొని బయలు దేరాడు. నేరేడుచర్ల నుంచి బయలుదేరిన సందీప్ చిల్లేపల్లి వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో గాయపడ్డాడు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. సందీప్ తండ్రి బండావత్ శ్రీనునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

బైక్ అదుపుతప్పి..



ప్రభాకర్ (ఫైల్)

రాజాపేట: యాదాద్రిభువనగిరి జిల్లా రాజా పేట మండలం జాల గ్రామంలో గ్రామానికి చెందిన చెవిటి ప్రభాకర్(32) కార్మికునిగా పని చేస్తున్నాడు. జాల గ్రామంలోని ఆదివారం రాత్రి తన బైక్‌పై మైసమ్మ ఆలయం వద్దకు వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ ఎదురుగా రావడంతో ట్రాక్టర్‌ను తప్పించబోయి అదుపు తప్పి పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమాధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య సంతోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

ట్రాక్టర్ టైర్ కింద పడి డ్రైవర్ దుర్మరణం



వెంకటేశం (ఫైల్)

కనగల్: నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని బుడుమర్లపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందాడు. బోయనపల్లి గ్రామానికి చెందిన కదారి వెంకటేశం(45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం 10గంటల సమయంలో గ్రామవాగులో ఇసుకను ట్రాక్టర్‌లో నింపుకుని నల్లగొండకు బయల్దేరాడు. మార్గమధ్యలో బుడుమర్లపల్లివద్ద ట్రాక్టర్ ట్రాలీ డోర్ కొక్కెం ఊడింది. బండిని రోడ్డు పక్కకు ఆపి మరో డ్రైవర్ సాయంతో డోర్‌ను సరిచేస్తున్న క్రమంలో ట్రాక్టర్ ముందుకు కదిలింది. కదులుతున్న ట్రాక్టర్‌ను ఆపే ప్రయత్నంలో స్టీరింగ్ పట్టుకుని డ్రైవర్‌సీటులోకి ఎక్కేప్రయత్నంలో వెంకటేశం జారి కిందపడ్డాడు. అతడి తల మీదుగా టైర్ వెళ్లడంతో తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటేశ్ కుమారుడు శివ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని..



శక్రు, సాయి(ఫైల్)

డిండి: నల్లగొండ జిల్లా డిండి మండలం జాలు తండా వద్ద సోమవారం ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఇద్దరు మృతిచెదారు. డిండి మండలం కొత్తతండాకు చెందిన జటావత్ శక్రు(54) చెరుకుపల్లి నుంచి తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. తవక్లాపూర్ నుంచి మరో బైక్‌పై మిదిశేషాయికుంటకు వింజమూరి సాయి(20) వెళుతున్నాడు. మార్గమధ్యలో జాలు తండా సమీపంలో శక్రు, సాయి ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన వింజమూరి సాయి అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన శక్రును దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. వింజమూరి సాయి అవివాహితుడు కాగా, ఇంటర్ పూర్తిచేసి హైదరాబాద్‌లో ఓ దుకాణంలో పని చేస్తున్నాడు. శక్రు వ్యవసాయం చేస్తూ తండాల్లో జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.



ఆహ్లాదం..ఆనందం

మండే ఎండల సమయంలో చెట్లకు పూసిన పసుపు పచ్చ, గుబాజీ, తెలుపు రంగు పూలు చూపరులను కనువిందు చేస్తున్నాయి. యాదాద్రి పెద్దగుట్టపై ఇరువైపులా వెళ్లే రహదారి డివైడర్ మధ్యలో ఉన్న చెట్లకు పూసిన పూలు మెరుస్తున్నాయి. యాదగిరిగుట్టకు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు పెద్దగుట్టవైపు రోడ్డు మార్గంలో వేళ్లే దారిలో చెట్లకు పూసిన పూలు పర్యటకులకు ఎంతో ఆహ్లోద పరుస్తున్నాయని భక్తులుసంతోషం వ్యక్తం చేస్తున్నారు.

● స్టాఫ్ ఫోటో గ్రాఫర్ యాదాద్రి-ఆంధ్రజ్యోతి


అందాల అనుపు

ఒక వైపు ఎత్తైన కొండలు... మరోవైపు గలగ లపారే కృష్ణమ్మ.. ఇంకో వైపు పచ్చదనంతో ఆకట్టుకునే పార్కులు...గౌతమ బుద్ధుడి కాలం నాటి చరిత్రపు కళ్లకు కట్టినట్లు నిర్మాణాలు.. ఆచార్య నాగార్జునుడి చరిత్రకు గుర్తుకు తెచ్చే కట్టడాలు. ఇవన్నీ నాగార్జున సాగర్‌లోని అను పు సొంతం. ప్రకృతి సోయగాలతో కృష్ణవేణి నీటి సవ్వడితో పచ్చని పచ్చిక బయళ్ల మధ్య చల్లని గాలులల తో అల రాడుతూ పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. దేశ విదేశాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి ఏటా వేల సంఖ్యలో వస్తుంటారు. 2006లో అమరావతిలో జరిగిన కార్యక్రమానికి వెళ్తూ బౌద్ధమత గురువు దలైలామా అనుపులో ఒక మొక్కను కూడా నాటారు. అప్పటి నుంచి వివిధ దేశాల నుంచి వచ్చే బౌద్ధ పర్యాటకులు దలైలా మా నాటిన మొక్కను సందర్శిస్తుంటారు. అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న అనుపు గురించి ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- (ఆంధ్రజ్యోతి -నాగార్జునసాగర్)

» గౌతమ బుద్ధుడి చరిత్రకు సజీవ సాక్ష్యం » కళ్లను కట్టిపడేసే ప్రకృతి సోయగం





బౌద్ధ మతానికి కేంద్ర బిందువు గౌతమ బుద్ధుడు. ఆయనకు సంబంధించిన ఎన్నో అన వాళ్లు నాగార్జునసాగర్‌లోనే చోటు చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వేలు చేశారు. 1956వ సంవత్సరానికి ముందు వరకు కృష్ణానది ప్రవహిస్తున్నా చుట్టుపక్కల మొత్తం దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంతో నిండి ఉంటుంది. నాటి ప్రధాని నెహ్రూ 1955లో నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి ఇక్కడే బాగుటుందని ఎంపిక చేశారు. గౌతమ బుద్ధుడి ఆనవాళ్లకు నెలవైన ఈ ప్రాంతాలన్నే ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ సమయంలో పలుచోట్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం తవ్వకాలు జరిపారు. తవ్వకాల్లో గౌతమ బుద్ధుడి కాలం నాటి చరిత్రకు అద్ధం పట్టే పలు వస్తువులను, బుద్ధుడి పాలరాతి విగ్రహాలను,ధాతువులు, పలు రకాల లోహపు వస్తువులు బయటపడ్డాయి. వీటిని భద్రపరిచేందుకు నాటి ప్రభుత్వం అనుపు నుంచి 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న(ప్రస్తుతం జలాశ యంలో ఉంది)నాగార్జునకొండ, అనుపులను ఎంపిక చేశారు. నాగార్జునకొండలో ప్రత్యేకంగా మ్యూజియాన్ని ఏర్పాటు చేసి నాటి చరిత్రకు అద్దంపట్టేలా ఉన్న వస్తువులను మ్యూజియంలో భద్రపరిచి ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. మ్యూజియంలో బౌద్ధ కాలం నాటి పలు వస్తువులను, శిల్ప సంపద, నేటి తరానికి నాటి చరిత్ర అర్థమయ్యేలా పలు నిర్మాణాలు ఇక్కడ కనిపిస్తాయి. ఇక అనుపు ప్రాంతాన్ని పరిశీలిస్తే ఇక్కడ బుద్ధుని కాలంనాటి విద్యా వ్యవస్థను వివరించే విశ్వవిద్యాలయాన్ని పునర్నిర్మాణం చేశారు. అలనాటి క్రీడా ప్రాంగాణం, వసతి గృహాలు, ఆధ్యాత్మికంగా ఉండే విహారాలు, బౌద్ధమతం ప్రచారం, అప్పటి నిర్మాణాలు కళ్లను కట్టిపడేస్తుంటాయి.

కళ్లను కట్టిపడేసే ప్రకృతి సోయగం

అనుపు ఎత్తుగా ఉండే ప్రాంతం నుంచి చూస్తే ప్రకృతి ప్రేమికుల కళ్లకు ప్రకృతి సోయగం కట్టిపడేస్తుంది. ఇక్కడ కళ్లను కట్టిపడేసే ఎన్నో సుందర దృశ్యాలు కనిపిస్తాయి. పురావస్తు శాఖ అభివృద్ధి చేసిన పునర్నిర్మిత కట్టడాలు, దానిచుట్టూ పెంచిన పచ్చదనం, ఎత్తైన కొండలు, దూరంగా కనిపించే కృష్ణాతీరం, అద్భుతంగా ఉంటుంది. ఇక్కడ నాడు నిర్మించిన హంపి స్టేడియం నమూనాలో నేటి ఎల్బీ స్టేడియాన్ని నిర్మించారు. హంపి స్టేడియంలో నాడు మల్లయుద్ధాలు, ముష్టియుద్ధాలు జరిగేవని చరిత్ర చెపుతుంది. అంతే కాకుండా ఇక్కడ నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే విద్యార్థులు కూడా క్రీడల్లో శిక్షణను ఈ స్టేడియం లోనే ఇచ్చేవారట. వర్షాకాలంలో ఇక్కడ అందాలు పర్యాటకులను మంత్ర ముగ్ధుల్ని చేస్తాయి. సాగర్‌కు వచ్చే ప్రతి పర్యాటకుడు తప్పనిసరిగా అనుపును సందర్శిస్తుంటారు. ఇక్కడ పునర్నిర్మిత కట్టడాలను నాటి చరిత్రను వివరించేలా తెలుగు, ఇంగ్లిష్, హిందీ బాషల్లో బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డులను చదివి ఇక్కడి చరిత్రను తెలుసుకున్న పర్యాటకులు ఆశ్చర్యపోతుంటారు. ఇంతటి చరిత్ర ఉన్న ఈప్రాంతాన్ని ప్రతి పర్యాటకుడు ఒక్కసారైఆనా సందర్శించాలని కోరుకుంటారు.



నాగార్జునసాగర్‌కు 8 కిలోమీటర్ల దూరంలో పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో అనుపు అనే ప్రాంతం ఉంది. హైదరాబాద్ నుంచి 160 కిలోమీటర్ల దూరం, నల్లగొండకు 70 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడ పార్కులు, బౌద్ధమత పునర్నిర్మాణాలు చూడటానికి ఎలాంటి రుసుము(టికెట్) వసూలు చేయరు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	519.00
టీఎంసీలు	147.4580
ఎడమకాల్వకు నీటి విడుదల	8,454
కుడికాల్వకు	8,023
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1,800 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	17,287క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	0

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	33.58 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46 (టీఎంసీలు)
ప్రస్తుత నీటి మట్టం	630.35 అడుగులు
టీఎంసీలు	1.44 (టీఎంసీలు)
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	26.86 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	187.63 క్యూసెక్కులు



పట్టుబడిన వాహనంతో ఎస్ఐ శివతేజ

రేషన్ బియ్యం పట్టివేత

కేతేపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట వైపు నుంచి హైదరాబాద్ వైపునకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం కేతేపల్లి పోలీసులకు పట్టుబడింది. కేతేపల్లి ఎస్ఐ ఎ.శివతేజగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం. కేతేపల్లి పోలీసులు సోమవారం 65వ నంబరు జాతీయ రహదారిపై ఇనుపాముల శివారులోని మల్లన్నగుట్ట వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ వాహనాన్ని నిలిపిన డ్రైవర్ అనుమానాస్పదంగా వ్యవహరిస్తుండు. దీంతో టాటా ఇంట్రా వాహనంలో తనిఖీ చేయగా 45 క్వింటాళ్ల బియ్యం లభించాయి. పట్టుబడిన వాహనంలో ఉన్న ధరావత్ అరుణ్, లావుడ్యా రాజ్‌కుమార్‌ను విచారించగా మిర్యాలగూడ మండలంలోని రావులపెంట పరిసర గ్రామాల్లో బియ్యం కొనుగోలు చేసి భువనగిరికి తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని కేతేపల్లి ఎస్ఐ ఎ.శివతేజగౌడ్ వివరించారు.

తెలంగాణ అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర కీలకం



హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న బక్కని నరసింహులు

హుజూర్‌నగర్ మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో కీలకమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో సోమవారం టీడీపీ మునిసిపల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ ఎంతోగానో కృషి చేసిందన్నారు. త్వరలోనే గ్రామ, మండల, నియోజకవర్గ పార్లమెంటరీ కమిటీలను ఎన్నుకుంటామన్నారు. తెలంగాణలో టీడీపీ సభ్యత్వాలు రెండు లక్షలు నమోదయ్యాయని అన్నారు. చంద్రబాబుపై కేసీఆర్ కుటుంబం అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్లే బీఆర్ఎస్ నష్టపోయిందన్నారు. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం కల్పించింది చంద్రబాబేనని అన్నారు. అనంతరం టీడీపీ నాయకురాలు ఈశ్వరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, టీడీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, నల్లగొండ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, ఆళ్ల బాగ్యమ్మ, శీతల రోషపతి, రాములు, నాగయ్య, గంగయ్య, కొండలు, వెంకటయ్య, కనకరత్నం, వెంకట్రావ్, మస్తాన్, బాలాజీ, మధు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కిన జోష్ నింపిన నరసింహులు

హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులకు పట్టణంలోని ఇందిరా సెంటరులో సోమవారం ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాగా ఇందిరా సెంటరు నుంచి కోదాడ రోడ్డులోని టీడీపీ కార్యాలయం వరకు బక్కని నరసింహులు సైకిల్ తొక్కారు. సుమారు కి.మీ దూరం సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు. కార్యక్రమంలో టీడీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లుగౌడ్, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర పరిశోధనలతో బహుముఖాభివృద్ధి

● ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ పురుషోత్తం ● ఐసీఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో జాతీయ సదస్సు ప్రారంభం



మిర్యాలగూడ టౌన్ : సావనీర్‌ను విడుదల చేస్తున్న పురుషోత్తం, చిత్రంలో ముత్యంరెడ్డి, ఇంద్రకాంత్, కోటేశ్వరరావు, పున్నయ్య, ఉపేందర్, నరేష్ తదితరులు

మిర్యాలగూడ టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సమగ్ర పరిశోధనలతోనే బహుముఖాభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు ఆ అంశంపై పట్టు సాధించాలని ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ సెమినారును సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగాభివృద్ధితోనే ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతీయ సదస్సుకు ఎంపికయ్యేలా ప్రాజెక్టు రూపొందించిన కళాశాల ఆర్థికశాస్త్ర విభాగాన్ని ఆయన అభినందించారు. సదస్సుకు హాజరైన ఎకనామిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే.ముత్యంరెడ్డి మాట్లాడుతూ సెమినార్‌లతో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, ఆర్థిక అంశాలతో కూడిన అర్థశాస్త్రం అన్ని శాస్త్రాల్లోకెల్లా గొప్పదన్నారు. కీలక ఉపన్యాసకర్త డాక్టర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ రాష్ట్రం అన్నిరంగాల్లో జాతీయ సగటును దాటడం ఆహ్వానించదగిన పరిణామమన్నా రు. ఎన్జీ యూనివర్సిటీ ప్రొఫెసర్ కోటేశ్వరరావు మాట్లా డుతూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రాంతం అనువైనదన్నారు.

20 శాతం నిధులు కేటాయించాలి

తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ పున్నయ్య మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా 'గ్రోత్ ప్రొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ, ప్రాస్పెక్ట్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై తమదైన ప్రజెంటేషన్లు సమర్పించిన ఆచార్యులు నూతన అభివృద్ధివిధానాలు, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు, ఆర్థిక సంక్షోభాలనే అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ నరేష్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, వైస్‌ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు యాద'గిరి'ప్రదక్షిణ

● శివకేశవులకు విశేష పూజలు



స్ఫటిక లింగానికి హారతి ఇస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రం (స్వాతి) సందర్భంగా ఈ నెల 18వ తేదీన గిరిప్రదక్షిణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఏభాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 5.30గంటలకు ప్రారంభించే గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామిఅమ్మవార్లకు శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. నృసింహుడికి నిత్యపూజలు, సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. రామలింగేశ్వరాలయంలో స్ఫటికమూర్తులకు అభిషేకాలు కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.19,29,241 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

క్రీడలు ఆత్మీయత, ఐక్యతకు ప్రతీక



కోదాడలో చెస్ ఆడుతున్న విశ్రాంత ఉద్యోగులు

కోదాడ టౌన్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): క్రీడలు ఆత్మీయత, ఐక్యతకు ప్రతీకని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. కోదాడలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరుగుతున్న రిటైర్డు ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడలు, సాహిత్య, సాంస్కృతిక పోటీలను సోమవారం పర్యవేక్షించి మాట్లాడారు. మొదటిసారిగా రిటైర్డు ఉద్యోగులు రాష్ట్ర స్థాయి పోటీలను కోదాడలో నిర్వహించడం చరిత్రలో ఒక మైలురాయి వంటిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి ఆరుపదుల వయసు దాటిన వారంతా పోటీలకు యువకుల్లా తరలివచ్చారని అన్నారు. కాగా మంగళవారం క్యారమ్స్, చెస్, టెన్నికాయిట్, షటిల్, నడక పోటీలు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి. రేపు మధ్యాహ్నం వరకు ఫైనల్స్ నిర్వహిస్తామని, తనంతరం బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్‌రావు, భ్రమరాంబ, రఘు, ఓరుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డారు.. కొలువులు కొట్టారు

● పలువురు గ్రంథాలయ పాఠకులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఎంపిక



కవిత, శ్రావణి, మాలిక, దాసు

మిర్యాలగూడ టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్‌సీ సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హెచ్‌డబ్ల్యూవో) (గ్రేడ్-1, 2) ఫలితాల్లో మిర్యాలగూడ, సాగర్ నియోజవర్గాలకు చెందిన 8 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరంతా మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయ పాఠకులు కావడం విశేషం. గ్రంథాలయంలో సిద్ధమైన దాసు, కవిత, జయరాం, నాగసైదులు, మాలిక, శ్రావణి, సమీన, లోకేష్ ఉన్నారు. కొలువులు సాధించడం పట్ల లైబ్రేరియన్లు తారకేశ్వరి, సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కొలువులు సాధించిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పాములగుండ్ల వాసికి



శంకర్ రెడ్డి

కట్టంగూరు : మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన గుజ్జుల శంకర్ రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. కొన్నేళ్లుగా నల్లగొండలోని పలు జూనియర్ కళాశాల్లో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగానికి సన్నద్ధమై హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. తను ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల సహచర ఆధ్యాపకులు, గ్రామస్తులు శంకర్‌రెడ్డిని అభినందించారు.

బారికేడ్లను ఢీకొన్న ఆయిల్ ట్యాంకరు

కేతేపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ఖాళీ ఆయిల్ ట్యాంకరు అదుపు తప్పిరోడ్డు వెంట ఉన్న బారికేడ్లను ఢీకొని నిలిచిపోయింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లిలో మండల కేంద్రం సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన మేరకు సంఘటన వివరాలిలా ఉన్నాయి. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ట్యాంకరు డ్రైవర్ మద్యం మత్తులో రోడ్డు పక్కన నిలిచిన ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టి ముందుకు దూసుకెళ్లి హైవేకు సర్వీసు రోడ్డుకు మధ్యన గల ఇనుప బారికేడ్లను ఢీకొట్టింది. ప్రమాద దాటికి ట్యాంకరు ఇంజిన్ నుంచి పొగలు రావడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు నకిరేకల్ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అంటుకోకుండా ఆపారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ స్వల్పంగా గాయపడినట్లు తెలిసింది.

'వల్లభ' పరిశ్రమ వద్ద ఇరువర్గాల ఘర్షణ



ఘర్షణ పడుతున్న గ్రామస్థులు, కార్మికులు

చౌటుప్పల్ రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తుప్రాన్ పేట గ్రామ పరిధిలోని వల్లభ మిల్క్ ప్రొడక్ట్ పరిశ్రమ వద్ద సోమవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. వల్లభ మిల్క్ పరిశ్రమ వల్ల తుప్రాన్ పేట గ్రామ రైతుల పొలాల పంటకు నష్టం కలుగుతోందని, పరిశ్రమ వదిలిన నీటితో పశువులు చనిపోతున్నాయని మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు పరిశ్రమ ఎదుట ఆందోళన నిర్వహించి పరిశ్రమలోనికి చొచ్చుకువెళ్లారు. ఉదయం పీసీబీ అధికారులు వల్లభ పరిశ్రమను తనిఖీ చేయడానికి అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలియడంతో స్థానికులు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. గ్రామస్థులకు కంపెనీలో పని చేసే వర్కర్లకు మాట మాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో ఒకరినొకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో స్థానిక మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. పరిశ్రమ ఎదుట ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ఇరువర్గాలను శాంతింపజేశారు.

పరిశ్రమను తనిఖీ చేసిన పీసీబీ అధికారులు

వల్లభ మిల్క్ పరిశ్రమను పీసీబీ ఈ.వెంకన్న సోమవారం తనిఖీ చేశారు. పరిశ్రమలోని బోర్లను పరిశీలించారు. నీటి శాంపిళ్లను సేకరించారు. పరిశ్రమ పరిసరాల్లోని మూడు బోర్ల నుంచి సైతం నీటి శాంపిళ్లను సేకరించారు. నివేదికను పై అధికారులకు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

త్రోబాల్‌లో జాతీయస్థాయికి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల, మార్చి17, (ఆంధ్రజ్యోతి) : చిట్యాలలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు త్రోబాల్ క్రీడలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 16న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు పందిరి సహస్రలక్ష్మి, మహ్మద్ ముబాసిర్, పోకల ప్రీతిజెస్సీ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల28నుంచి 30వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ముగిసిన వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

.కనగల్, మార్చి 17.(ఆంధ్రజ్యోతి) : కనగల్ వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు ఉత్సవ విగ్రహాల ఊరేగించారు. రథోత్సవంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని భక్తిశ్రద్ధలతో ముందుకు లాగారు. అనంతరం పూర్ణాహుతి దోపోత్సవం అర్చకులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు ముగిశాయి. విజేతలకు ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులను ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తలు తిరుమలనాథ్, శ్రీనివాస్‌రావు, వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్ చక్రవర్తి, మాజీ సర్పంచ్ సునీతాక్రిష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు

మర్రిగూడ వ్యవసాయ అధికారిగా సాహ్రోస్

మర్రిగూడ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి):మర్రిగూడ మండల వ్యవసాయ అధికారిగా సాహ్రోస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిప్యూటేషన్‌లో ఉన్న ఏవో హేమలత దేవరకొండ వ్యవసాయ టెక్నికల్ కార్యాలయానికి వెళ్లారు. సాహ్రోస్ సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఏఈవోగా పనిచేశారు. టీజీపీఎస్‌ఈ నిర్వహించిన పరీక్షల్లో అగ్రికల్చర్ ఆఫీసర్‌గా కావడంతో ఏవోగా బాధ్యతలు చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ రూరల్, మార్చి 17 ఆంధ్రజ్యోతి) : నల్లగొండ పట్టణంలో 11 కేవీ లైన్ మరమ్మతు కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ రోడ్డు, ఫారెస్ట్ రోడ్డు, శివాలయం ఏరియాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



జ్ఞానప్రకాష్, ఎంపీడీవో, కట్టంగూరు

ఇంటర్వ్యూ Interview

వేసవి ప్రారంభమవడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కట్టంగూరు ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు తెలిపారు. ఆయన తీసుకుంటున్న చర్యలను గురించి ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో చెప్పారు.
(ఆంధ్రజ్యోతి-కట్టంగూరు)

ఆంధ్రజ్యోతి: వేసవిలో తాగునీటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంపీడీవో: ప్రస్తుతం మండలంలో తాగునీటి సమస్య లేదు. ఏప్రిల్, మే నెలలో కొన్ని గ్రామాల్లో సమస్య ఏర్పడే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి? ఏఏ గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉంది?

ఎంపీడీవో: 22 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పరడ, బాస్కర్లబా యి, గార్లబాయిగూడెం, చెర్వు అన్నారం గ్రామాల్లో భూగర్భ జలా లు అడుగంటుతున్నాయి. ఈ గ్రామాల్లో వచ్చే రెండు నెలల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో తాగునీటిని ప్రజలకు ఎలా అందుతున్నాయి?

ఎంపీడీవో : మండలంలోని కొన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మరికొన్ని గ్రామాలకు గ్రామపంచాయతీ బోర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వేసవి దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులకు ఏమైనా ప్రతిపాదనలు పంపారా?

ఎంపీడీవో: వచ్చే రెండు నెలల్లో కొన్ని గ్రామాల్లో, కొన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామపంచాయతీ బోర్లు మరమ్మతుకు గురయ్యే అవకాశం ఉంది. గ్రామాల్లోని అద్దె బోర్లను వాడుతామని చెడిపోయిన బోర్లకు మరమ్మతుకు, అద్దె బోర్లకు నిధులు కావాలని ప్రతిపాదనలు పంపాం. తాగునీటి సమస్య ఏర్పడకుండా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యదర్శులతో సమావేశాలు నిర్వహిస్తున్నాం. వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చేయడమే మా లక్ష్యం.

తహసీల్దార్‌గా పరశురాం



తిప్పర్తి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండల తహసీల్దార్‌గా కొత్తపల్లి పరశురాం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన స్వప్న బదిలీపై వెళ్లడంతో పరశురాం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట

శాలిగౌరారం, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబారీపేట గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై పోరుబాట చేపట్టారు. గ్రామంలో సమస్యలకు సంబంధించి వివిధ బజార్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను గుర్తించడం, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నందున వెంటనే పరిష్కరించాలని ప్రత్యేకాధికారి, గ్రామ కార్యదర్శిని కోరారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి చలకాని మల్లయ్య గ్రామశాఖ కార్యదర్శి చలకాని కుమార్, నాయకులు నూనె గట్టయ్య, చలకాని శ్రీశైలం, నూనె నరేష్, మాగి నర్సయ్య, చలకాని అంజయ్య పాల్గొన్నారు.

కళాకారులకు డప్పుల బహూకరణ



గురజాలలో కళాకారులకు డప్పులు అందజేస్తున్న శ్రీనివాస్ దంపతులు

శాలిగౌరారం, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం గురజాల గ్రామానికి చెందిన 25మంది డప్పు కళాకారులకు గురజాల తాజా మాజీ సర్పంచ్, గుండా శ్రీనివాస్ తన తల్లిదండ్రులు కిష్టయ్య -అనసూర్య జ్ఞాపకార్థం 25 మంది కళాకారులకు రూ.50వేలు విలువ చేసే డప్పులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్కకంటి యాదయ్య, కోక యాదయ్య, రాచకొండ గణేష్, అలకుంట్ల వెంకన్న, ముత్యాల వెంకన్న, అంతయ్య, నాగరాజు ఉన్నారు.

డంపింగ్‌యార్డు తరలించేవరకు పోరాటం

చిట్యాల, మార్చి17, (ఆంధ్రజ్యోతి) : శివనేనిగూడెం గ్రామం సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డును తరలించేవరకు పోరాటం కొనసాగిస్తామని శివనేనిగూడెం అఖిలపక్ష నాయకులు, గ్రామస్థులు తెలిపారు. సోమవారం రెండోరోజు కూడ డంపింగ్‌యార్డు వద్ద చెత్త తరలింపు వాహనాన్ని అడ్డుకుని నిరసన తెలిపారు. డంపింగ్‌యార్డు వల్ల గ్రామం ఖాళీ చేసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి డంపింగ్‌యార్డు ఇక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోనాయకులు రుద్రవరం లింగస్వామి, కన్నెబోయిన మహలింగం, గుండాల నరేష్‌గౌడ్, నూతి సైదులు, ఎడ్ల మహలింగం పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

చిట్యాలరూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దకాపర్తి జడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లుకేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, యశోధర, కైలాష్, లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, బ్రహ్మయ్య, రవీందర్, శ్రీనివాస్, వెంకటేష్, బుచ్చయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

● మునుగోడు రూరల్ : కొంపల్లి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాల నందు పదోతరగతి విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సలహాలు, సూచనలు విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరె విజేందర్‌రెడ్డి విద్యార్థులకు కావాల్సిన పరీక్షకు కావాల్సిన మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల, హెడ్ మాస్టర్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

కొంపల్లి రామలింగేశ్వర ఆలయం సందర్శన

మునుగోడు రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి గ్రామంలోని పురాతన శివాలయం పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ రమేష్, అసిస్టెంట్ స్టాఫ్ వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ గుడి పునర్నిర్మాణానికి కావాల్సిన కొలతలను తీసు కున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెదిరె విజేందర్‌రెడ్డి, బోయపర్తి లింగయ్య, వీరమళ్ల సురేష్, సంకు శంకర్, శంభుగౌడ్, జడిమడ్ల నర్సింహ, దశరథ, బొలెపల్లి వెంకన్న పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

మునుగోడు రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన వర్రె అశోక్, బొల్లం పుష్పలత, రావిగూడెం గ్రామానికి చెందిన రెడ్డిమల్ల వెంకటేస్ సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీమనపల్లి సైదులు సోమవారం లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి నాగరాజు, బొల్లం మహేష్, నరసింహ, బొల్లం శ్రీశైలం పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

మునుగోడు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): డీవైఎఫ్ఐ మండల కమిటీ సోమవారం ఎన్నుకున్నారు. మండలకేంద్రంలో సోమవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొడ్డుపల్లి నరేష్ (కొరటికల్), ప్రధాన కార్యదర్శిగా యాసరాణి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులుగా కట్ట వెంకన్న, యాట వంశీ, చినగోని గణేష్, చరణ్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర మహేందర్, పరగోని లింగస్వామి, తో పాటు మరికొంతమంది సభ్యులను ఎన్నుకున్నారు.

నత్తనడకన రోడ్డు విస్తరణ పనులు

● కొనసాగుతున్న బంగారిగడ్డ నుంచి కొండమల్లేపల్లి రోడ్డు పనులు ● త్వరగా పూర్తి చేయాలని వాహనదారుల వేడుకోలు



పెద్దాపురం నాంపల్లి మధ్యలో కంకర పోసి బీటీ వెయ్యని రోడ్డు



నాంపల్లి -తిరుమలగిరి రోడ్డు మధ్యలో రాళ్లు

(ఆంధ్రజ్యోతి-నాంపల్లి) : చండూరు మండలం బంగారిగడ్డ నుంచి నాంపల్లి మీదుగా కొండమల్లేపల్లి మండలం ప్రధాన రహదారి వరకు చేపట్టిన రోడ్డు విస్తీర్ణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి చండూరు మండలం బంగారి గడ్డ, తుమ్మలపల్లి నాంపల్లి మండలంలోని నర్సింహుల గూడెం, రాందాస్ తండా, పెద్దాపురం, నాంపల్లి, తిరుమలగిరి, పసునూర్, మేళ్ల వాయి, పులికుట్ల, సుంకిశాల, ముష్టిపల్లి, రాజ్యా తం డా, కొండమల్లేపల్లి మండలం హైదరాబాద్ మెయి న్ రోడ్డు వరకు గత ప్రభుత్వం డబుల్ రోడ్డు కోసం 45 కిలో మీటర్లకు రూ.60.8 కోట్లు మంజూరు చేసింది. 2023 సంవత్సరంలో అప్పటి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, అప్పటి మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి నాంపల్లి మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద శంకుస్థాపన చేశారు. కానీ పనులు ప్రారంభించలేదు.

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడి రాజ గోపాల్‌రెడ్డి డబుల్ రోడ్డు పనులు చేపట్టాలని చొరవ తీసుకుని త్వరగా పూర్తి చేయాలని అధికారులతో ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తున్నారు. అయినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు కూడా చేపట్ట లేదు. సీసీ రోడ్డు వేసిన దగ్గర ఇరుపక్కల బర్మ్‌పోయాక పోవడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు ఈ రోడ్డుకు పోసే మట్టిలో పెద్ద పెద్ద బండరాళ్లు వస్తున్న చూసి చూడనట్టుగా చదును చేస్తున్నారు. రాందాస్ తండా నుంచి నాంపల్లి గ్రామ చివరి వరకు కంకర పోసి ఏడాది గడుస్తున్న ఇప్పటి వరకు బీటీ రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మట్టి పోసిన రోడ్డు, కంకర పోసిన రోడ్డు వెంట ఉన్న పంటల పైన దుమ్ము పడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దుమ్ము లేవ కుండా నీటిని కొట్టి, త్వరగా రోడ్డు పనులు నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

గడువు లోగా పూర్తి చేస్తాం

ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన గడువు లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు జరుగుతున్నాయి.

- వికాస్, ఆర్అండ్‌బీ ఏఈ

త్వరగా పూర్తి చేయాలి



పనులు నెమ్మదిగా జరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులు త్వరగా పూర్తి అయితే వాహన దారులకు ఇబ్బందులు తొలుగుతాయి. ప్రతి రోజు ఉద్యోగస్తులు వ్యాపారులు ఏదో ఒక పని మీద మల్లేపల్లి, చండూరుకు వెళ్లాలన్న ఈ రోడ్డు ఉంటే వెళ్లాల్సి ఉంటుంది కావున వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు.

- దాచేపల్లి నర్సింహ బీజేపీ మండలాధ్యక్షుడు

వాహనదారుల ఇబ్బందులను తొలగించాలి



మల్లేపల్లి రోడ్డు గుండా పోవాలంటే దుమ్ము కళ్లల్లో పడి వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.. పెద్ద పెద్ద వాహ నాలు నడవడంతో రోడ్డు పక్కన ఉండే పంట పొలాలు దుమ్ముపడి చేతికి వచ్చే పంట ఇళ్లకు రాకుండా పో తుంది. రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి వాహనదారుల రైతుల ఇబ్బందులను తొలగించాలి.

-నక్క చంద్రశేఖర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్, నాంపల్లి

30న కవి సమ్మేళనం

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా సాహితీ మేకల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30న జిల్లా కేంద్రంలో ఉగాది కవి సమ్మేళనం పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పున్నం అంజయ్య సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 9మందికి రాష్ట్ర స్థాయి పుర స్కారాలు అందజేస్తామని తెలిపారు. కవు లు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ

మునుగోడు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చండూరు సీఐ ఆదిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వాహన తనిఖీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహ నానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను వాహనదారులు తమ వెంటనే ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. సీఐ వెంట ఎస్ఐ ఇరుగు రవి, ఏఎస్ఐ కోటిసింగ్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

బెంచీల బహూకరణ

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.25వేల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలను బహూకరించారు. 1989-90 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు లింగయ్య, పూర్వ విద్యార్థులు రాపోలు శ్రీదేవి, చెరుపల్లి శ్రీనివాస్, ప్రదీప్, గోపి కృష్ణ, జ్యోతి, వెంకన్న, శ్రీనివాసచారి, నూక రాజుగురువులు గోవిరెడ్డి, మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

గుండె పోటుతో పారిశుధ్య కార్మికుడి మృతి

మర్రిగూడ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొట్టాల గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు ఉబ్బు నర్సింహ(35) గుండె నొప్పితో మృతి చెందాడు. ఆదివారం రాత్రి గుండె పోటుతో ఇంట్లో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎంపీవో రవికుమార్ నర్సింహ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పారిశుధ్య కార్మికుడు మరణించాడని సమాచారం తెలవడంతో రూ.20వేలు మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య ద్వారా అందజేశారు. అలాగే గ్రామ మాజీ ఉపసర్పంచ్, సీపీఐ గ్రామశాఖ రైతుసంఘం కోశాధికారి బుర్ర శేఖర్, ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు లింగయ్య ఆధ్వర్యంలో రూ.10వేలు అందజేశారు. నర్సింహ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు.

ఐసీడీఎస్ నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్నా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, అంగన్‌వాడీ ఉద్యోగులు

నల్లగొండ రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట అంగన్వాడి ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో పొందుపర్చిన కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు విజయలక్ష్మి, పార్వతి, మన్నెమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే నల్లగొండ తాసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ శ్రీనివాస్‌కు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్ర సౌజన్య, ఎడవెల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ రేణుక ధనుంజయ్ పాల్గొన్నారు.

● నాంపల్లి, చిట్యాల, కట్టంగూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నాంపల్లి, చిట్యాల, కట్టంగూరు తాహసీల్దార్ కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీలు దర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రం అందజేశారు. నాంపల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి రమావత్ కవిత, డి.సునీత, చిట్యాలలో గంగుల జయమ్మ, కార్యదర్శి సైదమ్మ, లక్ష్మి, రేణుక కట్టంగూరులో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు ఆశ తవిటి వెంకన్న, ధనలక్ష్మి, చెరుకు జానకి, శోభ, పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యే వరకు గ్రూప్స్ నియామకాలు నిలిపివేయాలి



నల్లగొండ దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం రూపు దాల్చే వరకు గ్రూప్ -1, 2,3 ఉద్యోగ ఫలితాల నియామకాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరహార దీక్షలు సోమవారం 7వ రోజు కొనసాగాయి.. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీ కరణకు సామాజిక న్యా యం జరిగే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కురుపాటి కమలమ్మ, పెరిక శ్రీని వాసులు, జలేందర్, రణవీర్, మల్లేపల్లి రాంబాబు, మాచారం వెంకన్న, జయకుమార్, గిరి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి

శాలిగౌరారం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియ మాకాలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు సురేష్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎమార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా జరుగుతున్న నిరాహార దీక్షలకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ సంఘీభావం తెలిపారు. మండల ఇన్‌చార్జి కారుపాటి అంబేద్కర్, బట్ట శ్రీను, బట్ట సైదులు, సోమయ్య, బట్ట సైదులు, శ్రీకాంత్, ఉపేందర్, వెంకటేష్, వెంకన్న, మల్లేష్ ఉన్నారు.

విద్యుత్ కోతలను నివారించాలి : బీజేపీ



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న బీజేపీ శ్రేణులు

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో లోవోల్టేజీ సమస్య పరిష్కరించడంతో పాటు విద్యుత్ కోత నివారించి పంటలను కాపాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కోరారు. సోమవారం నాడు కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికే ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాసంగి సీజన్‌లో దొడ్డు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతు భరోసా సకాలంలో అందించాలన్నారు. యాసంగి వరి కోతలు మొదలైనందున వెంటనే ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేసి, చేసి బస్తాలు, లారీల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, వీరేల్లి చంద్రశేఖర్, గుండా నవీన్ రెడ్డి, సాయన్నగౌడ్, వెంకట్ రెడ్డి, పాపిరెడ్డి, సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమ్మనబోలు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అమ్మనబోలు స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఎస్ఎఫ్) సౌజన్యంతో పరీక్షా సామగ్రిని సోమవారం అందజేశారు. నార్కట్‌పల్లి ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పూర్వవిద్యార్థులతో కలిసి ఏఎస్ఎఫ్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్న పాఠశాల పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు చింతకాయల పుల్లయ్యను ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శేఖర్‌రెడ్డి చింతకాయల పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎస్ఎఫ్ సభ్యులు శివ, రమేశ్, సతీశ్, కిరణ్, గణేశ్ పాల్గొన్నారు.

● చిట్యాలరూరల్ : మండలంలోని వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్షప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు డి. స్వామి, ఎ. నాగయ్య, ఎస్‌కే లతీఫ్, ఎస్. సైదులు, పి. కృష్ణమూర్తి, శివ సాయి పాల్గొన్నారు.

రాములోరి ఆలయ నిర్మాణానికి చేయూత

నాంపల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి తిరుమలగిరి గ్రామానికి చెందిన మహమ్మద్ రావుఫ్ రూ.60వేలు అందజేశాడు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్, ఆలంపల్లి ఆనంద్ కుమార్, సంగెం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు, భరతయ్య పాల్గొన్నారు.

ఎండిన పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

నాంపల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఎండిన వరి పొలాలకు నష్టపరిహారం ఒక ఎకరానికి రూ.30వేలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం పల్లేటి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముత్తిలింగం మాట్లాడుతూ ఎండి పోయిన వరి పంటకు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అనంతరం రైతు సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని ఎ న్నుకున్నారు. అధ్యక్షుడిగా అందుగుల రాములు, కార్యదర్శిగా పల్లేటి వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా దండిగా శంకరయ్య, సహాయ కార్యదర్శిగా వాపిపాక ముత్తయ్య, మరో ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,కొమ్ము లక్ష్మయ్య, సైదులు, ఎల్లయ్య ఉన్నారు.

ఆశ్రమానికి సరుకుల అందజేత

నల్లగొండ క్రైం, మార్చి 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీస్ కార్యాలయంలో పని చేస్తున్న సీఐ డానియల్ కుమార్- హరిత దంపతుల చిన్న కుమార్తె మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు స్థానిక చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో సోమవారం నిర్వహించారు. చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు, చాక్లెట్లతో పాటు 50 కిలోల బియ్యం, వంటనూనెతో పాటు సామాగ్రి అందించారు

ఏప్రిల్‌లో ఉద్యోగాలు

(5వ పేజీ తరువాయి)

మిగిలిన 96 కుటుంబాలకు సంబంధించి కొన్నింటిపై అభ్యంతరాలు ఉండగా, మరికొందరు తమ కుటుంబంలో ఎవరికి ఉద్యోగానికి సిఫార్సుచేయాలో తేల్చుకోలేక, ఉద్యోగానికి అర్హత కలిగినవారు లేకపోవడం వంటి కారణాలతో ఇంకా ధ్రువీకరణ పత్రాలు సమర్పించలేకపోయారు. అయితే వీరిలో ఇప్పటికే ధ్రువీకరణపత్రాలు ఇచ్చిన వారిలో 344 మందికి రెండో విడతలో నియామకపత్రాలిస్తామని ప్రభుత్వం పేర్కొనడంతో వారంతా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. మిగిలిన 96 కుటుంబాల వారికి సంబంధించి కూడా విచారణ, లేక పత్రాల పరిశీలన త్వరగా పూర్తిచేసి రెండో విడతలోనే ఉద్యోగాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు.

అటవీభూములు సాగుచేసిన వారిపై తేలని వైఖరి

ప్లాంట్‌కు భూసేకరణ సమయంలో మొదటి విడతలో భూములు కోల్పోయినవారికి అప్పట్లో గెజిట్ ప్రకారం ఉద్యోగహామీ పత్రాలిచ్చారు. ఆ తర్వాత ప్లాంట్ నిర్మాణం ప్రారంభమయ్యాక సైతం మరికొంత భూమిని సేకరించారు. అయితే వీరికి ఎలాంటి ఉద్యోగహామీ పత్రాలు ఇవ్వలేకపోయారు. వీరితో పాటు అటవీభూములు సాగుచేసే గిరిజనులకు (ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు కలిగిన) పరిహారం ఇచ్చారు. వీరికి సైతం ఉద్యోగహామీ పత్రాలివ్వలేదు. ఇలా అటవీభూములు కోల్పోయినవారు సుమారు 200 కుటుంబాలుంటే, మలివిడత భూసేకరణలో భూములు కోల్పోయినవారు 90 పైచిలుకు కుటుంబాల వరకు ఉన్నాయి. ఈ కుటుంబాలకు ఉద్యోగాలివ్వాలా? వద్దా? అనే విషయంలో ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కాగా, నిర్వాసితులు మాత్రం వారి కుటుంబీకులకు ఉద్యోగాలిప్పించాలని మంత్రులు, ఎమ్మెల్యే, స్థానిక నేతలకు, కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలిస్తూ వేడుకుంటున్నారు.

త్వరగా ఉద్యోగంలో చేర్చుకోవాలి

పవర్‌ప్లాంట్‌లో ఇళ్లు, భూములు కోల్పోయాం. మాకు తొలి విడతలోనే ఉద్యోగాలిస్తామని ప్రకటించారు. సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా ఉద్యోగం ఇవ్వలేదు. దీంతో కుటుంబ పోషణ కూడా ఇబ్బందికరంగా మారింది. ఇదిగో, అదిగో అంటూ కాలయాపన చేస్తుండడంతో ఇబ్బంది పడుతున్నాం. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే నెలలో అయినా త్వరగా ఉద్యోగ నియామకపత్రం ఇచ్చి ఉద్యోగంలో చేర్చుకోవాలి.

రూపావత్ సేవానాయక్, కపూర్‌తండా నిర్వాసితుడు

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	18004251442
యాదాద్రి	1800 425 7106
సూర్యాపేట	1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.120	180	200
సూర్యాపేట	రూ.95	140	170
నల్లగొండ	రూ.100	145	180

ఉష్ణోగ్రత గరిష్ఠం 37.5 । కనిష్ఠం 20.0



అందాల అనుపు

కృష్ణమ్మ వెంట పచ్చదనం పరుచుకున్న ఎత్తయిన కొండలు.. గౌతమ బుద్ధుడి కాలం నాటి చరిత్రను చాటే నిర్మాణాలు.. ఆచార్య నాగార్జునుడు నడియాడిన నేల.. ఇవన్నీ నాగార్జున సాగర్‌లోని అనుపు సొంతం.

●7లో..

చూసొద్దాం



రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:32 (మంగళవారం సాయంత్రం)

సహర్: 5:00 (బుధవారం ఉదయం)

విజయవిహార్‌కు కొత్త సొబగులు

- రూ.5కోట్లతో ఆధునికీకరణ
- ఇప్పటికే ప్రారంభమైన పనులు
- మేలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు
- ఒక రోజు బుద్ధవనం, నాగార్జునకొండ సందర్శన
- విజయవిహార్ అతిథిగృహంలో బసకు ఏర్పాట్లు



సాగర్ హిల్‌కాలనీలోని విజయవిహార్ అతిథి గృహం

నాగార్జునసాగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రం, అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయవిహార్ వీఐపీ అతిథి గృహం కొత్త సొబగులు సంతరించుకోనుంది. మే నెలలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తుండగా, 140 దేశాలకు చెందిన యువతులు, మూడు వేల మంది దేశ విదేశీ మీడియా ప్రతినిధులు రానున్నారు. పోటీల మధ్య ఒకరోజు నాగార్జునసాగర్‌ను సందర్శించనున్నారు. దీంతో విజయవిహార్ ఆధునికీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5కోట్లు మంజూరు చేసింది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇక్కడికి వచ్చే వీఐపీలు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల కోసం 1963లో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో విజయవిహార్ అతిథి గృహం నిర్మించారు. రెండు దశాబ్దాల తర్వాత విజయవిహార్‌ను పర్యాటక శాఖకు అప్పగించారు. ప్రస్తుతం 'హరిత విజయవిహార్' పేరుతో నిర్వహిస్తున్నారు. 32 సంవత్సరాలుగా దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు, రాష్ట్రపతులు, గవర్నర్‌లు, సీఎంలు, మంత్రులు ఇక్కడే బస చేస్తారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 7వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే యువతులు, దేశ విదేశీ మీడియా ప్రతినిధులు పోటీల మధ్య ఒకరోజు నాగార్జునసాగర్, బుద్ధవనం, జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండను సందర్శించనున్నారు. దీంతో వారు బస చేసేందుకు వీఐపీ అతిథి గృహం విజయవిహార్‌ను ఎంపిక చేశారు.

ప్రారంభమైన పనులు



విజయవిహార్ అతిథి గృహానికి కొత్త సొబగులు అద్దుతున్నారు. విజయవిహార్‌లో మొత్తం 38 గదులు ఉండగా అందులో సమాగమం విభాగంలో 20 స్టాండర్డ్ రూమ్స్ , రిసెప్షన్ పైన 10 సూట్ రూమ్స్ సరోవర్ విభాగంలో 8 డీలక్స్ గదులున్నాయి. ఈ గదుల్లో ఉన్న పాత టైల్స్ తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయనున్నారు. బాత్ రూంలు, సీలింగ్, ఎలక్ట్రికల్, మంచాలు, తలుపులు, దర్వాజాలు, స్లాబ్ పైభాగంలో చిప్పింగ్ ఏర్పాటు చేయనున్నారు. టెంట్ కాటేజీలు, స్విమ్మింగ్ పూల్ మరమ్మతులు కూడా చేయనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ, ప్రభుత్వం నుంచి రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పనులు ప్రారంభమైనట్లు పర్యాటక శాఖ డీఈ శ్రీనివా‌స్‌రెడ్డి తెలిపారు. 45 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

ఎందుకు దాచిపెట్టారు?

ఇంటర్ బోర్డు అధికారుల విచారణ

హాలియా, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షల ప్రశ్న పత్రాల ప్యాకింగ్‌లో నిర్లక్ష్యంపై ఇంటర్ బోర్డు నుంచి వచ్చిన ఇద్దరు అధికారులు హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో సోమవారం విచారణ నిర్వహించారు. డీఐఈవో దస్రునాయక్‌తోపాటు, 12వ తేదీన పరీక్షా కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌గా విధుల్లో ఉన్న మల్లారెడ్డి, బాలాజీలను చీఫ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ జాకీర్‌హుస్సేన్, డిపార్ట్‌మెంటల్ అధికారి కట్ల వెంకటేష్‌ను విచారించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ కేంద్రానికి ముందుగా రావడానికి కారణం ఏంటి? జరిగిన పొరపాటుపై సమాచారం ఎందుకు ఇవ్వలేదు? సంఘటనను ఎందుకు దాచిపెట్టారు? అని ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ప్రశ్నించినట్టు సమాచారం. విచారణకు సంబంధించిన పలు విషయాలను బోర్డుకు నివేదించనున్నట్టు అధికారులు తెలిపారు. మరో వైపు ఈ ఘటనపై విచారించాల్సిందిగా సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించగా, ఆయన ఆదేశాల మేరకు అనుముల మండల తహసీల్దార్ రఘు విచారణ నిర్వహించారు. అయితే పోలీస్‌స్టేషన్‌లో పెట్టెల్లో భద్రపరిచిన ఇంటర్ మీడియట్ ప్రశ్న పత్రాలు డే-1 నుంచి డే-12 వరకు బండిల్స్‌గా ఉంటాయి. పరీక్షల నిర్వహణ తేదీల వారిగా వాటిని పెట్టెల్లో అమర్చుకుంటే పొరపాటు జరిగే అవకాశం ఉండదని, ప్రశ్నపత్రాలను తెచ్చేటప్పుడు ఒకటికి రెండు సార్లు సరిచూసుకుంటే సరిపోయేదని పలువురు సీనియర్ అధ్యాపకులు పేర్కొంటున్నారు. 12వ తేదీన నిర్వహించిన ఆరో రోజు పరీక్షకు సంబంధించిన జనరల్, ఒకేషనల్ ప్రశ్న పత్రాలతో పాటు 7వ రోజు ప్రశ్న పత్రాలను కూడా తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని పేర్కొంటున్నారు.



వైటీపీఎస్ నిర్వాసితులకు ఏప్రిల్‌లో ఉద్యోగాలు

యాదాద్రి థర్మల్‌పవర్ ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు, భూములు కోల్పోయినవారి కుటుంబీకులకు ఉద్యోగాలిచ్చే ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. తాజాగా, జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే నిర్వాసితులకు తొలిదశ నియామక ఉత్తర్వులు ఇచ్చే ప్రక్రియ చేపడతామని ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఇటీవల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వాసితులు ఉపముఖ్యమంత్రిని కలిసి ఉద్యోగాల గురించి విన్నవించగా, ఈ మేరకు వారికి హామీ దక్కింది.

– (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను కలిసిన నిర్వాసితులు

యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంతో నిర్వాసితులు, భూములు కోల్పోయినవారికి ఇంటికో ఉద్యోగమిస్తామని శంకుస్థాపన సమయంలో అప్పటి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొలిసారి పవర్‌ప్లాంటును సందర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించి ఉద్యోగాలిస్తామని, అది తమ కనీస బాధ్యత అని పేర్కొనడమే గాక, ఆ ప్రక్రియను వేగవంతంగా చేపట్టేందుకు జెన్‌కో, రెవెన్యూ యంత్రాంగాన్ని సమాయత్తం చేశారు. దీంతో గత ఏడాది అక్టోబరు నుంచి నిర్వాసితుల్లో ఉద్యోగాలకు అర్హులైన వారి వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించి కలెక్టర్ ద్వారా జెన్‌కో డైరెక్టర్‌కు నివేదించారు.

నైపుణ్య శిక్షణ ఇచ్చాకే కొలువులోకి

అర్హులైనవారికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చిన తర్వాత వారి అర్హతల మేరకు తొలుత నైపుణ్య శిక్షణ అందించాలని జెన్‌కో అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ఈ మేరకు వీరందరికీ తొలుత ఇప్పటికే పనిచేస్తున్న విద్యుదుత్పత్తి కేంద్రాల్లో శిక్షణ ఇప్పిస్తారని జెన్‌కో వర్గాలు చెబుతున్నాయి. అదేవిధంగా వీరిని కొంతకాలం పాటు ప్రొబేషనరీలో ఉంచుతారని, ఆ సమయంలో పూర్తిస్థాయిలో పనితీరు మెరుగుపడ్డాక రెగ్యులర్ చేస్తారని చెబుతున్నారు.

తొలిదశలో 112 మందికి కొలువులు

ఉపముఖ్యమంత్రి హామీ మేరకు తొలిదశలో ఏప్రిల్‌లో నిర్వాసితుల కుటుంబాల్లోని అర్హులకు ఉద్యోగ నియామకపత్రాలు ఇవ్వనున్నారు. గత ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో రెవెన్యూ అధికారులు మోదుగులకుంటతండా, కపూర్‌తండాలకు చెందిన జాబ్‌కార్డులు పొందిన 133 కుటుంబాల్లో ఉద్యోగానికి ప్రతిపాదిస్తున్న వారి విద్యార్హతల పత్రాలు, నివాస పత్రాలు, కులధ్రువీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికెట్లను పరిశీలించి నమోదు చేసుకున్నారు. వీటిలో 112 మందికి సంబంధించిన పత్రాలన్నీ సరిగా ఉన్నాయని వివరాలను జెన్‌కోకు సైతం అందజేశారు. తాజాగా, డిప్యూటీ సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ 112 మందికి ఏప్రిల్‌లో నియామక ఉత్తర్వులు అందనున్నాయి. మిగిలిన 21 కుటుంబాలకు చెందినవారికి సైతం ఉద్యోగాలు వస్తాయని, వారిచ్చిన ధ్రువీకరణ పత్రాలు, వారసత్వ ఖరారు పత్రాలను మరోసారి పరిశీలించిన తదుపరి ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపడతారని జెన్‌కో అధికారులు పేర్కొన్నారు.

- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క హామీ
- జెన్‌కోకు చేరిన అర్హుల వివరాల జాబితా
- ఎమ్మెల్యే బీఎల్ఆర్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎంను కలిసిన నిర్వాసితులు
- తొలివిడతలో 112 మందికి గ్రీన్‌సిగ్నల్
- మలివిడతలో అందరికీ ఇప్పిస్తామని హామీ
- చివరి విడత నిర్వాసితులు, అటవీభూములు కోల్పోయినవారిపై తేలని నిర్ణయం

రెండో విడతతో అందరికీ ఉద్యోగాలొస్తాయనే హామీ...

పవర్‌ప్లాంట్‌లో ఇళ్లను సైతం కోల్పోయిన మోదుగులకుంట తండా, కపూర్‌తండా వాసులతో పాటు, భూములను కోల్పోయిన వీర్లపాలెం, తాళ్లవీరప్పగూడెం(కొత్తపల్లి), తిమ్మాపురం గ్రామాలకు చెందిన మొత్తం 573 మందికి తొలుత ఉద్యోగ హామీ పత్రాలు అందజేశారు. వీరిలో రెండుతండాలకు సంబంధించిన 133 కుటుంబాలు మినహా, భూములు కోల్పోయిన 440 కుటుంబాలకు సైతం వారి కుటుంబాల నుంచి ఉద్యోగాల కోసం ఎవరికి ప్రతిపాదిస్తారో వారి విద్యార్హతలు, వారసత్వ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు వారిలో దాదాపు 344 మంది ఇప్పటికే ధ్రువీకరణ పత్రాలను అందజేయగా...

- మిగతా 8వ పేజీలో...

మఖానా పంటను జిల్లాలో విస్తరింపజేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): బీహార్ రాష్ట్రం మాదిరిగా జిల్లాలో 'మఖానా' పంటను విస్తరింపజేయాలని, ఈ పంట సాగుతో రైతులకు అధిక లాభం ఉందని, అందుకు వారిని ప్రోత్సహించాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం అనంతరం అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. మఖానాలో కాల్షియం ఎక్కువగా ఉంటుందని, దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయని, ప్రపంచ మార్కెట్లో సైతం దీనికి విపరీతమైన ధర ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పైలట్ పద్ధతిన జిల్లాలో సాగుచేసేలా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో మాట్లాడామన్నారు. ముందుగా నల్లగొండ, కట్టంగూరు, తిప్పర్తి, కొండమల్లేపల్లి, చందంపేట తదితర మండలాల్లో మఖానా ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే జిల్లా నుంచి శాస్త్రవేత్తలను, వ్యవసాయ అధికారులను బీహార్ రాష్ట్రానికి అధ్యయనం నిమిత్తం పంపించామన్నారు. అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ ఈ పంట సాగు పద్ధతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎంపిక చేసిన మండలాల్లో రైతులకు ఈ పంటపై అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయాధికారులు నోడల్ అధికారిగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ సీజన్‌కు ముందే ఆయా డివిజన్ల వారిగా రైతు సదస్సులు నిర్వహించాలన్నారు. జిలా రైతులు ఎక్కువ శాతం వరినే సాగుచేస్తున్నారని, వేసవిలో సాగునీరు సరిపోని సమయంలో, భూగర్భ జలాలు తగ్గినప్పుడు ఇబ్బంది ఏర్పడుతోందని, అదే ఆరుతడి, ఉద్యాన పంటలు సాగుచేస్తే తక్కువ నీటి వినియోగంతోపాటు లాభాలు కూడా పొందవచ్చన్నారు. వచ్చే వ్యవసాయ సీజన్‌లో రైతులు ఎంత మేర వరి సాగుచేస్తారో వివరాలు సేకరించాలన్నారు. మునిసిపాలిటీలు, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ నీటిని తాగేందుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించవద్దని అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళా ఎవరైనా ఇతర అవసరాలకు వినియోగిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించాలన్నారు. జిల్లా అధికారులంతా తప్పనిసరిగా 'ప్రజావాణి'కి హాజరుకావాలన్నారు. గత ఏడాది లాగే వచ్చే విద్యాసంవత్సరంలో జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం అనంతరం యూనిఫామ్స్ ఇచ్చేందుకు విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 1,180 పాఠశాలల్లో 70,253 మంది విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టేందుకు 1,180 స్వయం సహాయక బృందాలను గుర్తించామన్నారు. ఒక్కో సంఘానికి 70 చొప్పున డ్రెస్సులు ఇస్తున్నామని, మెటీరియల్ వచ్చిన వెంటనే మే 31నాటికి వీటిని కుట్టడం పూర్తిచేసి అందజేస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నత స్థానం సాధించేందుకు కృషి చేయాలి

సమాజంలో అత్యున్నత స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లకు చెందిన పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. పదో తరగతి జీవితంలో అన్నింటికీ పునాది అని, ఈ పరీక్షలను సవాల్‌గా తీసుకోవాలన్నారు. సమయాన్ని వృథా చేసుకోకుండా చదవాలన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పదో తరగతిలో 10జీపీఏ సాధించి జిల్లాకు పేరు తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఇన్‌చార్జి డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ప్రతీ గ్రామానికి ఒక పోలీస్ అధికారి నియామకం: ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రతీ గ్రామానికి ఓ పోలీస్ అధికారి(వీపీవో)ను నియమిస్తున్నామన్నారు. వీపీవోలు క్రమం తప్పకుండా జిల్లాలో వారికి కేటాయించిన గ్రామాన్ని సందర్శించాలన్నారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను వారి పైఅధికారులకు తెలియజేస్తూ పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. నేరాల అదుపునకు గ్రామంలో ప్రజలతో మమేకమవ్వాలని, నేరస్థుల కదలికలను, కొత్తగా వచ్చే అనుమానితుల సమాచారం తెలుసుకోవడం ద్వారా నేరాలను నిరోధించవచ్చన్నారు. అమాయక ప్రజలు మధ్యవర్తులు, పెద్దమనుషుల ప్రభావానికి గురికాకుండా సమస్యలపై భయాందోళన లేకుండా నేరుగా ఫిర్యాదుదారుడు అధికారిని కలిసే వాతావరణాన్ని వీపీవోలు కల్పించాలన్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌కి వస్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో పెంచాలన్నారు.

గ్రీవెన్స్‌డేతో సమస్యల పరిష్కారం

బాధితుల సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్టు ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 35 మంది బాధితుల నుంచి ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఫిర్యాదులు తీసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీస్ అధికారులను ఫోన్‌లో ఆదేశించారు.



గ్రీవెన్స్‌డేలో బాధితుల సమస్యను తెలుసుకుంటున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

21 నుంచి పదో తరగతి పరీక్షలు

డీఈవో భిక్షపతి

నల్లగొండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తామని, అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారని, ఆయన ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ ఏడాది పరీక్షలకు 105 రెగ్యులర్ కేంద్రాలను, మూడు ప్రైవేట్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 18,666 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలను రాయనున్నట్టు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ***
మిర్యాలగూడ
నాగార్జునసాగర్, దేవరకొండ
8 www.andhrajyothy.com ● మంగళవారం 18 మార్చి 2025

పలు దుకాణాలకు తాళం

మిర్యాలగూడ టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో ఆస్తి పన్ను వసూళ్లలో మునిసిపల్ అధికారులు దూకుడు పెంచారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులిచ్చినా స్పందించని సంస్థలు, దుకాణాలకు తాళం వేస్తున్నట్లు కమిషనర్ యూసుఫ్ తెలిపారు. ఏళ్ల తరబడి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని, సకాలంలో ఆస్తి, నీటి పన్నులు చెల్లించాలన్నారు. ఆయనవెంట అధికారులు జ్ఞానేశ్వరి, బాబా తదితరులు ఉన్నారు.

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు ప్రదానం

హాలియా, మార్చి17(ఆంధ్రజ్యోతి): హాలియా మునిసిపాలిటీకి చెందిన గొట్టిముక్కుల నరేష్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డును నల్లగొండలో అందుకున్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకుడు గంపా నాగేశ్వర్‌రావు ఆదేశాలతో అవార్డును ప్రముఖ రచయిత బెల్లి యాదయ్య, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, రీజనల్ సెక్రటరీ కోట్ల సాయికిరణ్ నుంచి అందజేశారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ మెంబర్లు, స్పీకర్స్ ట్రైనర్స్ వీరేల్లి శ్రీలత, హర్షిత, అంజిరెడ్డి, పృధ్వీ, రవి పాల్గొన్నారు.

వెల్లివిరిసిన ఆధ్యాత్మికం

● అంతటా ప్రత్యేక పూజల సందడి

పలు మండలాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠలతోపాటు ఆలయాల వార్షికోత్సవాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చింతపల్లి మండలంలో వేంకటేశ్వర స్వామి కల్యాణం కమనీయంగా సాగింది.



చింతపల్లి మండలంలోని గొడుకొండ్లలో వేంకటేశ్వరుడు, అలువేలు మంగ పద్మావతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ గంగా భవాని, లింగమంతులస్వామి అనుగ్రహం పొందాలని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, కాంగ్రెస్ సీనియర్‌నేత, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏ.వి.రెడ్డి అన్నారు. సోమవారం పీఏపల్లి మండలకేంద్రంలో గంగా భవాని, లింగమంతుల స్వామి జాతర సందర్భంగా వేర్వేరుగా దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంచుకోవాలన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి, మాజీ ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిల్లి సత్యశ్రీ యాదగిరి, మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ, గోర్ల రాంబాబు, లింగయ్య, గోర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

చింతపల్లి: వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గొడుకొండ్ల(వీ.టీన.నగర్)కొండపై భక్తులు అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మండపారాధన, ధ్వజారోహణం, గరుడముద్ద ప్రసాదం, అగ్నిప్రతిష్ఠ, సుదర్శన ఇష్ట హోమం భక్తిశ్రద్ధలతో జరిపారు. సాయంత్రం 7 గంటలకు అలువేలుమంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. కార్యక్రమానికి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సూర్యాపేట, హైదరాబాద్, సంగారెడ్డి, తదితర పట్టణాల నుంచి భక్తులు తరలివచ్చారు. విచ్చేసిన భక్తులకు ఆరు రోజుల పాటు అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులరాకతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా గోవిందనామ స్మరణతో మారుమోగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, ధర్మకర్తలు కోడిదూటి లక్ష్మమ్మ జంగయ్య, గడ్డం ఆంజనేయులు, మద్దెల కృష్ణగౌడ్, నాయకులు అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, అంగిరేకుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

హాలియా: అనుముల మండలం చింతగూడెం గ్రామంలో యాదవుల కులదైవం గంగమ్మతల్లి జాతరలో బైరెడ్డి కోటిరెడ్డితో కలిసి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ సోమవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా గంగమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మందడి సుధాకర్‌రెడ్డి, కూరాకుల సైదులు, కూరాకుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ కూరాకుల రామయ్య, కూరాకుల సత్యనారాయణ, బూడిద గోవిందుయాదవ్, రాజశేఖర్‌యాదవ్, కూరాకుల సోమరాజు, పిల్లి రవి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల్లేకుండా చర్యలు

ఏపూరి మురళీకృష్ణ,
ట్రాన్స్‌కో ఏఈ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

చింతపల్లి మండలంలో లోవోల్టేజ సమస్యను అధిగమించేందుకు అదనపు విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్‌కో ఏఈ ఏపూరి మురళీకృష్ణ తెలిపారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

(చింతపల్లి-ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: మండలంలో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఏఈ: అన్నీ గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కరించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సబ్‌స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేశారా ?

ఏఈ: మండలంలోని కుర్మేడ్, మల్లారెడ్డిపల్లి, మొద్దులమల్లేపల్లి, తదితర గ్రామాల్లో రూ.6కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. టెండర్ ప్రక్రియ పూర్తయింది. త్వరలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో అన్ని గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి?

ఏఈ: లైన్‌మన్లు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలోని గొడుకొండ్ల, వీటీనగర్, మొద్దులమల్లేపల్లి, కుర్మపల్లి, వింజమూర్, మల్లారెడ్డిపల్లి, సాయిరెడ్డిగూడెం, ఉమ్మాపురం గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయి. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఏఈ: విద్యుత్ సమస్య ఉంటే వెంటనే సిబ్బందికి ఆదేశించి, సమస్యలు ఉన్న చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసి వెంటనే సమస్యలు రాకుండా చూసుకుంటున్నాం.

అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి



దామరచర్లలో వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

డిండి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశావర్కర్లకు రూ.18వేల వేతనం, ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశావర్కర్లకు పదోన్నతితోపాటు వెయిటేజీ మార్కులు నిర్ణయించాలన్నారు. ఆశావర్కర్లకు ప్రతీ సంవత్సరం 20రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఆరు నెలలు మెడికల్ సెలవులు మంజూరు చేయాలని వినతిపత్రంలో డిమాండ్‌చేశారు.

దామరచర్ల: రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వారు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఆశాలకు రూ.18వేల వేతనం అందించడంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్, రూ.50లక్షల ఇన్సూరెన్స్ వంటి 18రకాల హామీలను పరిష్కరించాలన్నారు. ఈ నెల 19న కలెక్టరేట్ ముట్టడి, 24న చలో హైదరాబాద్ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌కె.సుబాని, జయమ్మ, ఇందిరా, శ్రీదేవి, గౌస్య, పద్మ, సరిత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ రూ.18వేలు వేతనాన్ని అందించాలని సీఐటీయూ రాష్ట్రనేత డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశాలతో కలిసి నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరికి వినతిపత్రం అందచేసి మాట్లాడారు. అనంతరం అన్నపురెడ్డిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, పాల్వాయి రాంరెడ్డి, పోలెబోయిన వరలక్ష్మీ, వడ్డెగాని సైదులు, రెమడాల భిక్షం, సుకన్య, ఆశా వర్కర్లు విఘ్నేశ్వరి, రాధిక, ప్రేమలత, నాగమణి, సుజాత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు : సీఐ

దేవరకొండ, మార్చి 17(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండలంలోని తాటికోలు, షైనంపల్లి, ముదిగొండ వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని దేవరకొండ సీఐ నర్సింహులు హెచ్చరించారు. సోమవారం దేవరకొండలో విలేకరులతో మాట్లాడారు. తాటికోలు వాగు మైనింగ్‌శాఖ ఆధీనంలో ఉందన్నారు. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకొని తీసుకోవాలన్నారు. అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు. దేవరకొండ పట్టణంలో దొంగతనాల నివారణకు పెట్రోలింగ్ నిర్వహించి అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో వ్యాపారులు, కాలనీవాసులతో సమావేశాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు పట్టణంతోపాటు గ్రామాల్లో కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చింతపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని మాజీ జడ్పీటీసీ మాస మంజుల భాస్కర్ అన్నారు. సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను ఆయన స్వగృహంలో సన్మానించారు. ఈ సందర్భంగా మంజుల భాస్కర్ మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కృషి అమోఘమన్నారు. నియోజవర్గ అభివృద్ధికోసం ఎమ్మెల్యే బాలునాయక్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, చైర్మన్ అంగిరేకుల గోపాల్, కాంగ్రెస్ నేతలు అంగిరేకుల గోవర్ధన్, హరినాయక్, అండేకార్ హరిప్రసాద్, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

వేములపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాలవారు ఆర్థికంగా చితికిపోకుండా ఉండేందుకుగాను ప్రభుత్వం అందజేస్తున్న సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధినుంచి మంజూరైన రూ.7.13లక్షల విలువైన చెక్కులను మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేసి మాట్లాడారు. నేడు అనేక కుటుంబాలు తమ వైద్య ఖర్చులకోసం వేలాది రూపాయలను ఖర్చుచేసి ఆర్థికంగా చితికిపోతున్నాయని, అలాంటి కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించేందుకే సీఎం సహాయనిధి అని అన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, పల్లా వీరయ్య, వెంకటయ్య, పేరెల్లి నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, పాండు, కిరణ్‌రెడ్డి, పుల్లయ్య, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించాలి

గుర్రంపోడు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జనాభా దామాషా ప్రకారం యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని కొప్పోలు గ్రామంలో జరిగిన మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. యాదవులు ఐక్యంగా ఉండి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా జాల చినసత్తయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దోటి గణేష్, ఉపాధ్యక్షులుగా బొల్లం శంకర్, కట్టెబోయిన రాంబాబు, శంకర్‌ను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయులే మార్గదర్శకులు : డీఎస్పీ



ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, మార్చి 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను తిరిగి పునఃశ్చరణ చేసుకోవడం వల్ల సబ్జెక్టుపై విద్యార్థికి పట్టు పెరుగుతుందన్నారు. పాఠశాల దశలోనే తమకు ఇష్టమైన సైన్స్, గణితం, గేమ్స్, సంగీతం, పెయింటింగ్‌లాంటి సబెక్టులను ఎంచుకుని ఆయా విషయాలపై నిశితమైన దృష్టిని సారించి విజ్ఞాన సముపార్జించి ఉన్నత శిఖరాలవైపు అడుగులు వేయాలన్నారు. చదువుతోపాటు వినయ విధేయతలను అలవర్చుకోవాలన్నారు. నైతిక విలువలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. ఎంఈవో బాలునాయక్ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఏఐపీసీ చైర్మన్ భవాని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, తావుర్యా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, వెంకటరమణారెడ్డి, కాంతయ్య, జంగయ్య, లక్ష్మయ్య, మీనా, భవాని, సీమా, నస్రీన్, రేణుక, పేరయ్య పాల్గొన్నారు.

శంకర్‌నాయక్‌కు నేతల అభినందనలు



శంకర్‌నాయక్‌కు అభినందనలు తెలుపుతున్న నాయకులు, చిత్రంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 17(ఆంధ్రజ్యోతి): నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన గిరిజన నేత కేతావత్ శంకర్‌నాయక్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో మిర్యాలగూడ ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ ఓ సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్‌లో ప్రస్థావన ప్రారంభించి పార్టీకి విధేయుడిగా కొనసాగుతున్న శంకర్‌నాయక్ ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. అదేవిధంగా వేములపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బంజారా నాయకులు చిట్టిబాబునాయక్, పాచునాయక్, బాషానాయక్, సైదనాయక్, మాణిక్యనాయక్, రవినాయక్, శ్రీనునాయక్, ప్రతాప్‌నాయక్, రవినాయక్, ఎన్ఎస్‌యుఐ నాయకులు బొంగర్ల వినోద్, కొమ్ము వెంకన్న, బొంగర్ల గిరి, ప్రసాద్ పాల్గొన్నారు.

శంకర్‌నాయక్ ఎంపికపై హర్షం

మిర్యాలగూడ టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా కేతావత్ శంకర్‌నాయక్ ఎంపిక కావడంపై కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శంకర్‌నాయక్ ఎంపికకు సహకరించిన పీసీసీ మాజీ నేత కుందూరు జానారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుప్పాల సుబ్బారావు, పసుపులేటి శివ, ఎం.వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, పాల్గొన్నారు.

గండ్రవానిగూడెంలో పశువైద్య శిబిరం

దామరచర్ల, మార్చి 17(ఆంధ్రజ్యోతి): పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇర్కిగూడెం గ్రామంలో సోమవారం గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి సందీప్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో 59 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించామని, 30 దూడలకు నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.శివారెడ్డి, గోపాలమిత్రలు సైదులు, ప్రభాకకర్, సదీప్, శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

300 రోజులు పని కల్పించాలి

● వ్య.కా.స. రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



వింజమూర్‌లో కూలీలతో మాట్లాడుతున్న ఐలయ్య

చింతపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు ఎన్ఎంఎంఎస్‌ను వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం (వ్య.కా.స.) రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. సోమవారం చింతపల్లి మండలంలోని వింజమూర్‌లో వ్యవసాయ కార్మికుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ ఎన్ఎంఎంఎస్ విధానంవల్ల ఉపాధిహామీ కూలీలు పని చేసినప్పటికీ సాంకేతిక లోపంతో నెట్ పని చేయకపోతే జాబితాలో పేరు నమోదు కాదన్నారు. కూలీలకు 300 రోజులు పని కల్పించి రోజువారి కూలీ రూ.600 అందించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న కూలీలకు వెంటనే జాబ్‌కార్డు మంజూరు చేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర సభ్యులు కంబాలపల్లి ఆనంద్, జిల్లా సహాయక కార్యదర్శి ఉడుకుంట్ల రాములు, చింతపల్లి మండల కార్యదర్శి పోలే యాదయ్య, కృష్ణయ్య, జాజుల వెంకటమ్మ, యాచారం యాదమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

నిడమనూరు ఏజీపీగా చినవీరయ్య



నిడమనూరు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ)గా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉన్నం చినవీరయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ న్యాయ వ్యవహారాల శాఖ ఉత్తర్వులు విడుదల చేయడంతో ఆయన సోమవారం నిడమనూరు కోర్టులో ఏజీపీగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడేళ్ల వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఏజీపీగా నియమితులైన వీరయ్యను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా తన సేవలను ప్రభుత్వం గుర్తించి ఏజీపీగా అవకాశం కల్పించిందన్నారు. తన నియామకానికి సహకరించిన కుందూరు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు, బార్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



సాగర్‌లో పరీక్ష సామగ్రి అందజేస్తున్న హెచ్ఎం శేషు

నాగార్జునసాగర్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరు తేవాలని ప్రధానోపాధ్యాయుడు శేషు అన్నారు. సోమవారం సాగర్ పైలాన్ కాలనీలో మేమూరి అభిరామేశ్వర్ రావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. హాల్ టికెట్‌లు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సాంబశివరావు, రాములు, రాజబాబు, అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, భాగ్య, బాలు, మాధురి, వరలక్ష్మీ, రాజేష్ పాల్గొన్నారు.

హాలియా: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ప్రకాష్ అన్నారు. సోమవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లిల్లీ తెరిస్సా, నిర్మల, రేణుక, వెంకట్‌రెడ్డి, షర్ఫుద్దీన్, శ్రీనివాస్, శ్యామల, చంద్రకళ, సీఆర్‌పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేములపల్లి: మండలంలోని సల్కునూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, స్కేళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భీమా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు యూత్ కమిటీ సభ్యులు తమవంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు ముకిరాల శ్రీను, బత్తుల నరేష్, గుండ్ల వేణు, గడ్డం శ్రీను, సురేష్, సైదులు, మహేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అడ్డుకోవాలి

మాడ్గులపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణాను ప్రతిఒక్కరూ అడ్డుకోవాలని ఏపీఎం చంద్రశేఖర్ అన్నారు. మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో వీవోలకు, వీవోఏలకు సోమవారం ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ అవగాహన కల్పించి మాట్లాడారు. మానవ అక్రమ రవాణా వయస్సుతో సంబంధం లేకుండా జరుగుతుందని, మోడలింగ్, సినిమా అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి మనుషులను అక్రమంగా తరలిస్తూ అవయవాల మార్పిడి చేస్తున్నట్లు తెలిపారు. వీవోఏలు బాధ్యతగా వ్యవహరించి, మానవ అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉషారాణి, సుశీల, జానిబేగం, నాగయ్య, సైదులు, స్వాగత్‌రావు, ఉమామహేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



తనిఖీ చేస్తున్న అధికారులు

దామరచర్ల, మార్చి 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాల్లో సోమవారం విజిలెన్స్ సీఐ ఎస్కే గౌస్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎలాంటి నకిలీ ఎరువులు లభ్యం కాలేదని అధికారులు తెలిపారు. నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, తరుచూ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వారివెంట వెంకట్‌రెడ్డి, రుషేంద్రమణి, సైదులు ఉన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

కొండమల్లేపల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీలో సోమవారం మధ్యాహ్నం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు బొడ్డుపల్లి అంజి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం బాధితుడు దేవరకొండలో తాను పని చేసే మెకానిక్ షాపునకు వెళ్లాడు. ఆయన భార్య కోటేశ్వరి ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లింది. మధ్యాహ్నం వచ్చి చూసే సరికి బీరువా తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి బీరువాలో ఉన్న నాలుగు తులాల బంగారం, రూ.40వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు అంజి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

వైటీపీఎస్ నిర్వాసితులకు ఏప్రిల్‌లో ఉద్యోగాలు

(5వ పేజీ తరువాయి)

మిగిలిన 96 కుటుంబాలకు సంబంధించి కొన్నింటిపై అభ్యంతరాలు ఉండగా, మరికొందరు తమ కుటుంబంలో ఎవరికి ఉద్యోగానికి సిఫార్సుచేయాలో తేల్చుకోలేక, ఉద్యోగానికి అర్హత కలిగినవారు లేకపోవడం వంటి కారణాలతో ఇంకా ధ్రువీకరణ పత్రాలు సమర్పించలేకపోయారు. అయితే వీరిలో ఇప్పటికే ధ్రువీకరణపత్రాలు ఇచ్చిన వారిలో 344 మందికి రెండో విడతలో నియామకపత్రాలిస్తామని ప్రభుత్వం పేర్కొనడంతో వారంతా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. మిగిలిన 96 కుటుంబాల వారికి సంబంధించి కూడా విచారణ, లేక పత్రాల పరిశీలన త్వరగా పూర్తిచేసి రెండో విడతలోనే ఉద్యోగాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు.

అటవీభూములు సాగుచేసిన వారిపై తేలని వైఖరి

ప్లాంట్‌కు భూసేకరణ సమయంలో మొదటి విడతలో భూములు కోల్పోయినవారికి అప్పట్లో గెజిట్ ప్రకారం ఉద్యోగహామీ పత్రాలిచ్చారు. ఆ తర్వాత ప్లాంట్ నిర్మాణం ప్రారంభమయ్యాక సైతం మరికొంత భూమిని సేకరించారు. అయితే వీరికి ఎలాంటి ఉద్యోగహామీ పత్రాలు ఇవ్వలేకపోయారు. వీరితో పాటు అటవీభూములు సాగుచేసే గిరిజనులకు (ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు కలిగిన) పరిహారం ఇచ్చారు. వీరికి సైతం ఉద్యోగహామీ పత్రాలివ్వలేదు. ఇలా అటవీభూములు కోల్పోయినవారు సుమారు 200 కుటుంబాలుంటే, మలివిడత భూసేకరణలో భూములు కోల్పోయినవారు 90 పైచిలుకు కుటుంబాల వరకు ఉన్నాయి. ఈ కుటుంబాలకు ఉద్యోగాలివ్వాలా? వద్దా? అనే విషయంలో ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కాగా, నిర్వాసితులు మాత్రం వారి కుటుంబీకులకు ఉద్యోగాలిప్పించాలని మంత్రులు, ఎమ్మెల్యే, స్థానిక నేతలకు, కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలిస్తూ వేడుకుంటున్నారు. ఈ నియమకాలపై ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంటే తప్ప స్పష్టత రాని పరిస్థితి నెలకొంది.

త్వరగా ఉద్యోగంలో చేర్చుకోవాలి



పవర్‌ప్లాంట్‌లో ఇళ్లు, భూములు కోల్పోయాం. మాకు తొలి విడతలోనే ఉద్యోగాలిస్తామని ప్రకటించారు. సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా ఉద్యోగం ఇవ్వలేదు. దీంతో కుటుంబ పోషణ కూడా ఇబ్బందికరంగా మారింది. ఇదిగో, అదిగో అంటూ కాలయాపన చేస్తుండడంతో ఇబ్బంది పడుతున్నాం. కుటుంబ పోషణ కోసం ఆటో నడుపుతూ జీవనం వెళ్లదీస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే నెలలో అయినా త్వరగా ఉద్యోగ నియామకపత్రం ఇచ్చి ఉద్యోగంలో చేర్చుకోవాలి.

రూపావత్ సేవానాయక్, కపూర్‌తండా నిర్వాసితుడు